గత కొంత కాలంగా నిజాన్ని ఉన్నది ఉన్నట్లుగా చేప్తూ పాఠకుల ఆధరణను చూరగొంటున్న 'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫర్లు,అసెంబ్లీ కేంద్రాల్లో పనిచేయడానికి రిపోటర్లు, మండలాలకు కంట్రీబ్యూటర్లు కావలెను.

akankshanewsdaily@gmail.com

WEB SITE akankshanews.com

8333818121

epaper akankshanews.com

తొలి ఆకాంక్ష

RNI TGTEL/25/A1964

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక

రిపోర్టర్లు కావలెను

త్వరలో నూతనంగా ప్రారంభం కాబోతున్న 'ఆకాంక్ష' దినపత్రికలో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను

Web Site : akankshanews.com

: akankshanewsdaily@gmail.com

ఆకాంక్ష డైలీ దినపత్రిక

స్టాఫ్ రిపోర్టర్లు

నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

ఎడిటర్ : పెనగోండ సతీష్, సెల్ : 8333818121

చీఫ్ ఎడిటర్ దాట్ల జెమ్సిరెడ్డి సెల్ : 9059188532

పబ్లిష్ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్. సంపుటి : 01, సంచిక : 02 ఎడిటర్ : పెనగొండ సతీష్, శుక్రవారం 01 -08-2025 పేజీలు 08. వేల 05రూ.

# పార్లమెంటు ఆవరణలో బాలకృష్ణ సందడి

## స్పీకర్ ఓంబిర్లతో మర్యాదపూర్వక భేటీ

## సమస్యలపై మనోహర్ లాల్ ఖట్టర్‌కు వినతులు



న్యూఢిల్లీ, **ఆకాంక్ష న్యూస్**

: పార్లమెంటు ఆవరణలో నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సందడి చేశారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పార్టీ ఎంపీలతో కలిసి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ-అయ్యారు. తన నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన

పలు వినతులు సమర్పించారు. అంతకుముందు బాలకృష్ణకు తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తాను రోజూ పార్లమెంటుకు వచ్చేందుకు ఉపయోగించే సైకిల్‌ను చూపించారు. దీంతో బాలయ్య అక్కడ సరదాగా కాసేపు సైకిల్

మిగతా 2లో

## రైల్వేలపై సమాచారహక్కు

# చట్టం కింద ఆరా

- విభజన చట్టం ప్రకారం కాజీపేట రైల్వే కోచ్
- ఎపికి విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు




2లో

# రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా కుట్రలు

- వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయింది
- ప్రభుత్వం మారుతోందంటూ సింగపూర్÷-కు మెయిల్
- మెయిల్ చేసిన మురళీకృష్ణకు వైకాపాతో సంబంధాలు
- రాజధాని అమరావతి అభివృద్ధికి సింగపూర్ అంగీకారం
- రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు
- మీడియాతో మంత్రి నారా లోకేశ్

మిగతా 2లో



అమరావతి,ఆకాంక్ష న్యూస్

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు రాకుండా చేయాలని వైసీపీ కుట్రలు పన్నుతోందని రాష్ట్ర ఐటీ-, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ విమర్శించారు. రేపో మాపో ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారిపోతుం దంటూ సింగపూర్ అధికారులకు మురళీకృష్ణ

# నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం



హైదరాబాద్ ఆకాంక్ష న్యూస్

తెలంగాణ హైకోర్టులో కొత్తగా నియమితులైన నలుగురు జడ్జిలు ప్రమాణ స్వీకారం చేశారు. చీఫ్ జస్టిస్ వీరితో ప్రమాణం చేయించారు. జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్, జస్టిస్ రామకృష్ణా రెడ్డి, జస్టిస్ సుద్దాల చలపతిరావు, జస్టిస్ గౌస్ మీరా మొహియుద్దీన్‌తో సీజే జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ప్రమాణం చేయించారు. హైకోర్టులో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు న్యాయమూర్తులు, లాయర్లు హాజరయ్యారు. హైకోర్టులో లాయర్లుగా ఉన్న ఈ నలుగురిని జడ్జిలుగా నియమించాలంటూ సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. దీంతో వారి నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 28న ఆమోదముద్రవేశారు. దీంతో రాష్ట్ర హైకోర్టులో జడ్జిల సంఖ్య 30కి చేరింది. మొత్తం 42 మంది జడ్జిలు ఉండాలి.

# రాష్ట్రంలో విద్యుత్తు పంపిణీకి కొత్త డిస్కం ఏర్పాటు

- నష్టాలొచ్చే కనెక్షన్లన్నీ ఒకే డిస్కం పరిధిలోకి..
- రుణపరపతి పెంచుకునే యోచనలో సర్కారు
- దీంట్లో భాగంగానే తెరపైకి విద్యుత్ డిస్కం
- పాత అప్పులు కూడా కొత్త డిస్కంకే అప్పగింత
- కుప్పలు తెప్పలుగా అప్పులు తెచ్చేందుకు ఎత్తుగడ
- కొత్త డిస్కం ఏర్పాటుపై అనేక సందేహాలు,
- సాధ్యాసాధ్యాలపై పలు అనుమానాలు



హైదరాబాద్, జూలై 31 **ఆకాంక్ష న్యూస్**

రాష్ట్రంలో విద్యుత్తు పంపిణీకి కొత్త డిస్కంను ఏర్పాటుచేయాలని ప్రజలు కోరలేదు. ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేయలేదు. విద్యుత్తు సంస్థలు కూడా ప్రతిపాదించలేదు. కానీ, రాష్ట్రంలో కొత్త డిస్కంను ఏర్పాటుచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పుడున్న డిస్కంల రుణ పరపతి బాగాలేకపోవడం, అప్పులు పుట్టే అవకాశం లేకపోవడంతో మరిన్ని అప్పుల కోసమే కొత్త డిస్కంను ఏర్పాటుచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించినట్టు సమాచారం. సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం ఇంధన శాఖపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మరో విద్యుత్తు పంపిణీ సంస్థ (డిస్కం)ను ఏర్పాటుచేయాలని అధికారులకు సూచించారు వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, గృహజ్యోతి కింద ఇండ్లకు 200 యూనిట్ల విద్యుత్తు, స్కూళ్లు, కాలేజీలు వంటి విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్తు తదితర ఉచిత పథకాలను ఈ డిస్కం పరిధిలోకి తేవాలని, రాష్ట్రమంతా ఒకే యూనిట్‌గా కొత్త డిస్కం పరిధి ఉండాలని సూచించారు. అధికారిక సమాచారం ప్రకారం రాష్ట్రంలో డిస్కంలు రూ.లక్ష కోట్ల అప్పుల్లో ఉన్నాయి. వీటి వడ్డీ శాతం 11, 12%గా ఉన్నది. ఏటా రూ.మూడు వేల కోట్లు వడ్డీలకే పోతున్నది. డిస్కంల క్రెడిట్ రేటింగ్ కూడా దారుణంగా ఉన్నది. గ్రేటర్ హైదరాబాద్‌లో

మిగతా 2లో

# ముగిసిన అమెరికా కాన్సూల్ జనరల్ పదవీకాలం

## జెన్నిఫర్ లార్సన్‌కు శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు



హైదరాబాద్,**ఆకాంక్ష న్యూస్**

: హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్‌గా తన పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న జెన్నిఫర్ లార్సన్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే చేనేత చీరను ఆమెకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ - అమెరికా మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య, సాంస్కృతిక మార్పిడి, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. ఆమె అందించిన సహకారం,దార్శనికతకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లోనూ తెలంగాణ -అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా సహకారం అందించాలని కోరారు.

# దేశానికి దశ, దిశ రాహులే: మహేశ్‌గౌడ్

- కేంద్రం మెడలు వంచైనా 42శాతం సాధిస్తాం
- కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీ రిజర్వేషన్ల హామీని నిలబెట్టుకుంటాం
- స్థానిక ఎన్నికల్లో పార్టీ ఆమోదించిన అభ్యర్థులకు మద్దతివ్వండి: మీనాక్షి

వివరాలు 2లో



## పార్లమెంటు ఆవరణలో బాలకృష్ణ సందడి



(మొదటి పేజీ (తరువాయి)

నడిపారు.కాసేపు సైకిల్ నడిపారు. అనంతరం టీడీపీ ఎంపీలతో కలిసి స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. స్పీకర్‌ను ఘనంగా సన్మానించి పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఆ తరువాత కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ- అయ్యారు. హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతులను ఆయనకు సమర్పించారు. తెలుగు దేశం పార్టీ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్న పార్టీ అని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ పాటుపడుతోందని బాలకృష్ణ ఈ సందర్భంగా అన్నారు. ప్రస్తుతం డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో బాలకృష్ణ అఖండ-2 మూవీలో నటిస్తున్నారు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సింహా, లెజెండ్, అఖండ బ్లాక్ బస్టర్ చిత్రాల తర్వాత బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబోలోని 4వ చిత్రమిది. అఖండ-2 బ్లాక్ బస్టర్ మూవీ అఖండకు సీక్వెల్. కాగా, ఈ సినిమా సెప్టెంబర్ 25న విడుదల కానున్నట్లు- సమాచారం.

## రైల్వేలపై సమాచారహక్కు చట్టం కింద ఆరా

హైదరాబాద్,జూలై31: సమాచార హక్కు కింద అడిగిన ప్రశ్నకు రైల్వే మంత్రిత్వ శాఖ నుంచి సమాధానం వచ్చింది. ఏపీ తెలంగాణ రెండు రాష్ట్రాలుగా విడిపోయి దాదాపు దశాబ్ధకాలం దాటేసింది. ఈ క్రమంలో రెండు రాష్ట్రాలకు ఏం దక్కింది అనే ప్రశ్నకు రైల్వేల నుంచి వివరణ వచ్చింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం అమలులో భాగంగా.. రైల్వే మంత్రిత్వ శాఖ విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటు- చేస్తోందని వెల్లడించింది. ఇదే క్రమంలో తెలంగాణలోని కాజీపేటలో రైల్వే కేచ్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు- బదులిచ్చింది.

దీనికి తోడు ఏపీ రాజధాని అమరావతిని ఇతర ప్రాంతాలతో కలిపేందుకు రైల్వే స్టేషన్లను నిర్మించనున్నట్లు- ప్రకటించింది. ఈ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు స్టార్ట్ అయినట్లు- రైల్వే శాఖ వెల్లడించింది. రైల్వే బోర్డు జాయింట్ డైరెక్టర్ సునీల్ ప్రభాత్ వివరాలను అందిస్తూ.. చట్టంలోని మౌలిక సదుపాయాలకు సంబంధించిన షెడ్యూల్ 13లోని 8, 10 ,11 అంశాలు మంత్రిత్వ శాఖకు సంబంధించినవని.. ఈ ప్రాజెక్టుల అమలు ప్రస్తుతం వివిధ దశల్లో ఉందని స్పష్టం చేశారు.

## పరామర్శలా..బలప్రదర్శనలా ?

అమరావతి,జూలై31 పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శన చేస్తున్నారని ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. నేరుగా వెళ్లి పరామర్శించకుండా ఇంత హంగామా చేయడం అవసరమా అని అన్నారు. పోలీసులు పరిమితంగా అనుమతి ఇచ్చినా కూడా తెలుసుకోకుండా ఇలా చేయడం దారుణమని అన్నారు. ఓ మాజీ సిఎంకు ఇది తెలియదా అని అన్నారు. జైళ్ల యాత్ర పేరుతో మాజీ సీఎం జగన్ విచిత్ర వేషాలు వేస్తున్నారని వంగలపూడి అనిత మండిపడ్డారు. మహిళలను ఎవరైనా కించపరిస్తే వారిని ప్రోత్సహిస్తామనే జగన్ ధోరణి సీఎంగా ఉన్నప్పుడు మారలేదని.. ఇప్పుడూ పోలేదని విమర్శించారు. చెల్లి వరుసయ్యే మహిళా నేతపై వ్యక్తిత్వ హననం చేసిన వారికి జగన్ మద్దతు పలకటాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. నెల్లూరులో జగన్ పర్యటనపై మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. వైకాపా మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలను కోర్టులు తప్పుపట్టాయి. సభ్య సమాజం ఛీకొడుతుంటే జగన్ ఒక్కరే వారికి మద్దతిస్తున్నారని అన్నారు.

## అభివృద్ధి కోసమే ఫిరాయించా: తెల్లం

భద్రాచలం,జూలై31భారత రాష్ట్ర సమితినుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత వేటుపై సుప్రీంకోర్టు తీర్పును శిరసా వహిస్తానని భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకటరావు అన్నారు.కోర్టు తీర్పులపై తమకు గౌరవం ఉందన్నారు. ప్రజాప్రతినిధిగా భద్రాచలం అభివృద్ధి కోసమే అధికారంలో ఉన్న కాంగ్రెస్‌లోకి వెళ్లానని స్పష్టంచేశారు. నియోజకవర్గంలో తనకు ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందన్న ఆయన.. ఒకవేళ ఉపఎన్నికలు వచ్చినా మళ్లీ గెలుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ప్రజల సంక్షేమం, ఈ ప్రాంత అభివృద్ధి తనకు ముఖ్యమని అన్నారు. వెనకబడ్డ భద్రాచలం విషయంలో తాను నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు.

## రోహింగ్యాలు చొరబాటుదారులా..శరణార్థులా?


న్యూఢిల్లీ,జూలై31 రోహింగ్యాల విషయమై కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆసక్తికర ప్రశ్నలు అడిగింది. రోహింగ్యాల విషయంలో దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. రోహింగ్యాలను శరణార్థులుగా ప్రకటించేందుకు అర్హులేనా? అని ప్రశ్నించిన సుప్రీంకోర్టు.. అసలు రోహింగ్యాలు చొరబాటుదారులో.. శరణార్థులో తేల్చాలని ఆదేశించింది. ఒకవేళ రోహింగ్యాలు చొరబాటుదారులైతే బహిష్కరిస్తున్నారా? అని కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించింది. అంతేకాదు,

రోహింగ్యాల బహిష్కరణకు కేంద్రం, రాష్ట్రాలు తీసుకున్న చర్యలేంటని కూడా అత్యున్నత న్యాయస్థానం కేంద్రాన్ని కోరింది.న్యాయమూర్తులు సూర్యకాంత్, దీపంకర్ దత్తా ఇంకా ఎన్.కోటీశ్వర్ సింగ్ లతో కూడిన బెంచ్ ఈ అంశంపై విచారణ జరిపింది. రోహింగ్యాలు చొరబాటుదారులో.. శరణార్థులో తేలాక ఇతర సమస్యలు, పర్యవసానాల గురించి మాట్లాడవచ్చని అభిప్రాయపడింది. ఒకవేళ రోహింగ్యాలు శరణార్థులుగా ప్రకటిస్తే, వారికి ఏ రక్షణలు లేదా హక్కులు ఉన్నాయో చెప్పాలని బెంచ్ ప్రశ్నించింది. అక్రమ వలసదారులైతే,వారిని నిరవధికంగా నిర్బంధించడం లేదా బెయిల్‌పై విడుదల చేయవచ్చా.. అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది.

# రాష్ట్రంలో విద్యుత్తు పంపిణీకి కొత్త డిస్కం ఏర్పాటు

(మొదటి పేజీ (తరువాయి)

భూగర్భ కేబుళ్లు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలున్నాయి. సబ్‌స్టేషన్లు నిర్మించేందుకు రెడీ అయ్యారు. భూగర్భ కేబుళ్లు వేయాలంటే రూ.వేలకోట్లు సమాకూర్చుకోవాల్సి ఉన్నది. సబ్‌స్టేషన్ల నిర్మాణానికి రూ.వందల కోట్లు కావాలి. మరిన్ని అప్పులు తెస్తేనే ఇవి పట్టాలెక్కుతాయి. డిస్కంల రుణ పరపతి పడిపోవడంతో కొత్త అప్పులు పుట్టడంలేదు. కొత్తగా ఏదైనా చేపట్టాలన్నా.. బ్యాంక్‌లు అప్పులిచ్చే పరిస్థితిలేదు. కొత్త అప్పుల కోసమే మూడో డిస్కంను ముందుకు తెచ్చినట్టు ప్రచారం జరుగుతున్నది. అందినచోటల్లా అప్పులు తెచ్చేందుకు రెడీ అవుతున్నట్టు సమాచారం. ఉచిత విద్యుత్తుతోపాటు కాంగ్రెస్ సర్కారు గృహజ్యోతి పథకాన్ని అమలుచేస్తున్నది.




ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నది. అన్ని రకాల పథకాలకు సబ్సిడీ కింద రూ.13, 499 కోట్లు చెల్లిస్తామని సర్కారు ఒప్పుకున్నది. అయితే, నెలకు రూ.900 కోట్ల నుంచి రూ.వెయ్యికోట్ల వరకు సబ్సిడీ కింద మంజూరుచేస్తున్నది. ఈ నేపథ్యంలో కొత్త డిస్కంను ఏర్పాటు చేసి, కొంత మూలధన వ్యయం కింద పెట్టి వరల్డ్‌బ్యాంక్, నాబార్డ్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పీఎఫ్‌సీ), రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్‌ఈసీ) నుంచి అప్పులు తీసుకునే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది.

రాష్ట్రంలో కొత్త డిస్కంను ఏర్పాటుచేయాలన్న సర్కారు నిర్ణయంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొత్త డిస్కం సాధ్యాసాధ్యాలపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. నష్టాలొచ్చే కనెక్షన్లను ఒకే డిస్కం కిందికి తీసుకొచ్చి లాభాలొచ్చే కనెక్షన్లను ఇప్పుడున్న డిస్కంల పరిధిలోకి తీసుకొచ్చే యోచనలో ప్రభుత్వ పెద్దలు ఉన్నారు. పైగా పాత రూ.లక్ష కోట్ల అప్పులను కూడా కొత్త డిస్కంకే బదలాయిస్తారు. ఇలా చేస్తేనే ఉత్తర డిస్కం, దక్షిణ డిస్కంల రుణ పరపతి పెరుగుతుంది. అప్పుడే కొత్త అప్పులు లభిస్తాయి. ఇదే ఆలోచనతో కొత్త డిస్కంను సర్కారు తెరపైకి తీసుకొచ్చిందన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.

# రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా కుట్రలు

(మొదటి పేజీ (తరువాయి)

అనే వ్యక్తి ఈ మెయిల్ చేశారని తెలిపారు. మురళీకృష్ణకు వైసీపీ నేతలతో సత్సంబంధాలు ఉన్నాయని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులందరికీ ఈ మెయిళ్లు పెట్టారని వివరించారు. వైసీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డికి చెందిన పీఎల్ఆర్ సంస్థతో మురళీకృష్ణకు సంబంధమున్నట్లు- తెలిసిందన్నారు. ఇదే క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ అని ఆయన అభివర్ణించారు. గురువారం అమరావతిలో మంత్రి నారా లోకేష్ విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీశారని మండిపడ్డారు. రాజధాని అమరావతి సంయుక్త అభివృద్ధికి సింగపూర్ అంగీకారం తెలిపిందన్నారు. సింగపూర్ పర్యటనలో రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. సింగపూర్‌లో నాలుగు రోజుల్లో సీఎం చంద్రబాబు 26 మీటింగ్స్ నిర్వహించారని వివరించారు. 19 వన్ టూ వన్ మీటింగ్స్‌లో తాను సైతం పాల్గొన్నానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ఎ÷-లాంట్, డేటా సెంటర్స్ ఏర్పాటు- కానున్నాయని చెప్పారు. అత్యధిక పన్నులు చెల్లింపు సంస్థగా ఉన్న అమర్ రాజా... పక్క రాష్ట్రానికి పారిపోయేలా చేశారని వివరించారు. అంతేకాదు.. లులూ గ్రూప్‌ను సైతం ఏపీ నుంచి జగన్ తరిమేశారని చెప్పారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణే తమ లక్ష్యమని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏపీ బ్రాండ్‌ను తిరిగి సాధించేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఏపీలో పెద్ద ఎత్తున డేటా సెంటర్లు రానున్నాయని తెలిపారు. ఆ క్రమంలో రాష్ట్రంలో టాటా ఇన్నోవేషన్ హబ్స్ ఏర్పాటు- కానుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్లస్టర్లుగా విభజించి.. అభివృద్ధికి శ్రీకారం చుట్టామని తెలిపారు. యువతకు ఉద్యోగాల కల్పన కోసం నైపుణ్య శిక్షణపై దృష్టి సారించినట్లు- వివరించారు. చంద్రబాబు ముఖ్య మంత్రి అయన తర్వాత ఏపీకి బ్రాండ్ తిరిగొచ్చిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారు.

వైసీపీ హయాంలో ఏకపక్షంగా సింగపూర్ ఒప్పందాలు రద్దు చేశారని ఆరోపించారు. వైసీపీ హయాంలో సింగపూర్ ప్రభుత్వంపై అవినీతి ముద్ర వేశారని గుర్తు చేశారు. విశాఖను ఐటీ- పటంలో పెట్టాలని తాము నిర్ణయించామని తెలిపారు. టీ-సీఎస్‌కు రూ.99 పైసల చొప్పున భూమి కేటాయించామని మంత్రి నారా లోకేష్ వివరించారు. వైఎస్ జగన్ నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా రాష్ట్రంలో ఎమర్జెన్సీ వాతావరణం ఉందని విమర్శించారు. దీనిపై నారా లోకేష్ తనదైన శైలిలో ప్రశ్నించారు. ఎమర్జెన్సీ వాతావరణం ఉంటే అసలు జగన్ బయటకు రాగలరా..? అంటూ ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ఇంటి గేటు-కు తాళ్లేసి కట్టలేదా..? అని గుర్తు చేశారు.

# జగన్ పర్యటనలో తోపులాట

## చేయివిరిగిన కానిస్టేబుల్

నెల్లూరు,జూలై31 వైకాపా అధ్యక్షుడు జగన్ నెల్లూరు పర్యటనలో తోపులాట జరిగింది. జైలులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని పరామర్శించిన తర్వాత మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటికి వెళ్తున్న సమయంలో వైకాపా కార్యకర్తలు ఆంక్షలు ఉల్లంఘించి భారీగా ప్రధాన రహదారిపైకి చేరుకున్నారు. నగరంలోకి ప్రవేశించినప్పటి నుంచే జగన్ రెచ్చగొడుతూ తన వెనుకే రావాలని కాన్వాయ్ నుంచి కార్యకర్తలకు పిలుపునివ్వడంతో వారు పరుగులు తీశారు. పోలీసులు వారిస్తున్నా జగన్ మాత్రం రండి.. రండి.. అని పిలవడంతో తోపులాట చోటు-చేసుకుంది. ప్రసన్న కుమార్‌రెడ్డి ఇంటికి చేరే రోడ్డుపై పోలీసులు పెట్టిన బారికేడ్లను కార్యకర్తలు పక్కకు నెట్టి ఒక్కసారిగా ముందుకెళ్లారు. ఈ క్రమంలో తోపులాట జరిగింది. ఈ



ఘటనలో కావలి స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ మాలకొండయ్యకు గాయాలయ్యాయి. ఓ సీఐ కిందపడిపోయారు. తోపులాటలో కానిస్టేబుల్‌పై వైకాపా కార్యకర్తలు పడిపోవడంతో ఆయన చేయి విరిగింది. దీంతో మాలకొండయ్యను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## దేశానికి దశ, దిశ రాహులే: మహేశ్‌గౌడ్

వికారాబాద్, జూలై 31పరిగి: కేంద్రం మెడలు వంచైనా బీసీలకు 42% రిజర్వేషన్లు సాధిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో పార్టీ ప్రకటించిన మేరకు బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడం ద్వారా ఇచ్చిన హామీని నెరవేర్చి తీరుతామని స్పష్టం చేశారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన 'కాంగ్రెస్ జనహిత పాదయాత్ర' కార్యక్రమానికి గురువారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని రంగాపూర్‌లో ఆయన శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిగిలో నిర్వహించిన సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. "ప్రభుత్వంలో ఉన్నారు.. పాదయాత్ర ఎందుకు?" అని కొందరు అంటున్నారని.. ఉచిత బస్సు నుంచి రేషన్ కార్డుల వరకు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నిలబెట్టుకుందని.. ప్రజలకు ఇంకా ఏం కావాలో తెలుసుకునేందుకు, వారి బాగోగులు తెలుసుకునేందుకు, వారికి వాస్తవాలు తెలియజేసి, మరింత చేరువయ్యేందుకు జనహిత పాదయాత్ర ను నిర్వహిస్తున్నట్లు వివరించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి ఎన్నో యాత్రలు, పాదయాత్రలు చేస్తేనే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు.

## పులిచింతల నుంచి భారీగా వరదనీరురాక

- ఇబ్రహీంపట్నం మండలంలో పర్యటించిన కలెక్టర్
- లంక గ్రామాల వద్ద అధికారుల అప్రమత్తం

విజయవాడ,జూలై31 పులిచింతల నుంచి వరద నీరు నిలకడగా వస్తోందని.. దీంతో ప్రకాశం బ్యారేజ్ అన్ని గేట్లు- పైకిఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నామని, లోతట్టు ప్రాంతాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ గురువారం అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలంలో పర్యటించారు. చినలంక, పెద్దలంక, ఫెర్రీ తదితర ప్రాంతాలను సందర్శించి.. వరద ఉధృతి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ బ్యారేజీకి ఎగువన, దిగువన ఉన్న ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని.. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటు-లో ఉండేలా ఆదేశాలిచ్చామన్నారు. గురువారం సాయంత్రం నాటికి వరద ఉధృతి మూడు లక్షల క్యూసెక్కులకు చేరుకునే అవకాశమున్నందున కృష్ణానది పరీవాహక ప్రాంతాల ప్రజలు వాగులు, వంకలు, కాలువలు వంటివి దాటే ప్రయత్నం చేయొద్దని.. చేపల వేటకు వెళ్లడం, పశువులు, గొర్రెలు, మేకలు వంటివాటిని వదలడం చేయొద్దని సూచించారు. నది వైపు వెళ్లకుండా పిల్లలను కూడా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. వరదకు సంబంధించి ప్రజల నుంచి సమస్యలను తెలుసుకునేందుకు, ఆ సమస్యల పరిష్కారానికి తక్షణం స్పందించి, క్షేత్రస్థాయిలో సమన్వయ శాఖల బృందాలను అప్రమత్తం చేసేందుకు జిల్లా కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేశామని.. ఇది 24 గంటలూ పనిచేస్తుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా సిద్ధంగా ఉన్నాయన్నారు. వరద పరిస్థితిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అయితే జాగ్రత్తగా ఉండాలని, అధికారులు, సిబ్బంది చేసిన సూచనలను పాటించాలని సూచించారు.

# మహిళా వీఆర్ఓ ఇంటికి వేళ్లి కోరిక తీర్చాలని బట్టలు విప్పిన ఎంఆర్ఓ...

● ఇంటికి వస్తా, కోడికూర వండిపెడతావా? అడిగితే ఇస్తావా...? అంటూ వీఆర్ఓకి మెస్సేజ్ లు..

● విఆర్ఓ తల్లి ఎంఆర్ఓకు దేహశుద్ధి చేసిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్







తిరుపతి జిల్లా(ఆకాంక్ష న్యూస్) :
తిరుపతి జిల్లా నాయుడుపేటలో ఓ మహిళా వీఆర్ఓపై ఆమె వృద్ధ తల్లి సమక్షంలోనే లైంగిక వేధింపులకు పాల్పడిన ఎంఆర్ఓపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సామాజిక మాధ్యమాల్లో ప్రస్తుతం చక్కర్లు కొడుతున్న ఓ వీడియో ఈ దారుణాన్ని ప్రజల్లోకి బట్టబయలు చేసింది. ప్రభుత్వ హోదాలో ఉన్న ఓ అధికారి ఎంతగా తారతంచాలు మరచి అణగారిన వర్గాలపై అధికార భాషలో దురుసుగా ప్రవర్తించాడనే దానికిదే నిదర్శనమని పలువురు అభిప్రాయ పడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే%ొ% నాయుడుపేటలో నివాసం ఉంటున్న ఓ మహిళా వీఆర్ఓను అదే మండలానికి చెందిన ఎంఆర్ఓ గత కొన్ని నెలలుగా లైంగికంగా వేధిస్తున్నాడు. ఉద్యోగ రీత్యా అవసరాల పేరుతో తరచూ కాంటాక్ట్‌లోకి వచ్చి, మొదట్లో చిన్నచిన్న అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం మొదలుపెట్టిన అతను, ఆ తర్వాత అసభ్యంగా ప్రవర్తించడం ప్రారంభించాడు. అలాగే ఇటీవల కాలంలో మెసేజ్‌ల రూపంలో ఆమెకు నేరుగా లైంగిక సంబంధాలకి సంబంధించిన సంబందితంగా అభ్యంతరకరంగా వ్యాఖ్యలు చేస్తూ వ్యవహరించటం ప్రారంభించాడు. "నీ ఇంటికి వస్తా, కోడికూర వండిపెడతావా? అడిగితే ఇస్తావా?" అనే సందేశాలతో ఆమెను మానసికంగా క్షోభకు గురిచేశాడు. సాయంత్రం సమయంలో ఎవ్వరికి చెప్పకుండా నేరుగా ఆమె ఇంటికి వెళ్లిన ఎంఆర్ఓ, ఆమెను చూడగానే బట్టలు విప్పాడు. తన కోరిక తీర్చాలని బలవంతం చేయడం ప్రారంభించాడు. అంతటితో ఆగకుండా ఆమెను శారీరకంగా సమీపించేందుకు ప్రయత్నించాడు. ఈ పరిస్థితుల్లో తీవ్ర భయంతో వున్న మహిళా వీఆర్ఓ తండ్రి వాదించలేనివల్ల తల్లికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చింది. ఆమె తల్లి వెంటనే ఘటనాస్థలికి చేరుకుని, ఒక్కసారిగా అతడిపై విరుచుకుపడింది. ఎంఆర్ఓని బూతులు తిట్టుతూ, చెంపదెబ్బల వర్షం కురిపించింది. "నీకు ఈ వయసులో లైంగిక కోరికలు రావడమే నీవంటి నీచులకు సిగ్గుచేటు" అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మొత్తం ఘటనలో ఉన్న కొందరు స్థానికులు వీడియో తీసి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేశారు. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అవుతోంది. ఈ ఘటనపై నాయుడుపేట ప్రజలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. "ప్రభుత్వ హోదాలో ఉన్న వారే ఇలా వ్యవహరిస్తే, సాధారణ మహిళలు ఎలా ఉద్యోగాలు చేస్తారు?" అంటూ పలువురు మండిపడుతున్నారు. "ఎంఆర్ఓ స్థాయిలో ఉన్నవాడు ఇలా ప్రవర్తించగలిగితే, కిందస్థాయి అధికారుల పరిస్థితి ఏంటన్నదే ప్రశ్న" అని నెట్‌జన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు ఇప్పుడే స్పందించకపోతే ఇలాంటివి మరింత ప్రబలే ప్రమాదముందని వారు హెచ్చరిస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత జిల్లా కలెక్టర్ స్పందించి, తక్షణమే అధికార స్థాయిలో విచారణ జరిపించి, బాధ్యుడిపై శాఖాపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. నాయుడుపేట పోలీస్ స్టేషన్‌లో మహిళా వీఆర్ఓ ఫిర్యాదు ఇవ్వనుండగా, కేసు నమోదు ప్రక్రియ కొనసాగుతోందని సమాచారం. ఈ దారుణ ఘటన మళ్లీ ఒకసారి మహిళల సురక్షితతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఉద్యోగ స్థలాల్లో మహిళల భద్రతేంటి? అధికార హోదాలో ఉన్న వారే వేధింపులకు పాల్పడితే పరిష్కారం ఏంటి? మహిళలకు రక్షణగా ఉండాల్సిన ప్రభుత్వ వ్యవస్థలోని కొందరు వ్యక్తుల వల్లే వారు బాధలు పడాల్సి వస్తోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇక ప్రజల వత్తిడితో జిల్లా యంత్రాంగం స్పందించి, సంబంధిత ఎంఆర్ఓపై కఠిన చర్యలు తీసుకోవడం ఖాయం అంటున్నారు అధికారులు. కేసు న్యాయపరంగా ఎలా సాగుతుందన్న దానిపై తుది నిర్ధారణ రావాల్సి వుంది. కానీ, ఇప్పటికే అధికార దుర్వినియోగానికి సంకేతంగా నిలిచిన ఈ ఘటన... ప్రభుత్వ వ్యవస్థపై గౌరవాన్ని దిగజార్చే విధంగా మారింది.

## అడవి పంది దాడిలో మహిళ మృతి

ఆసిఫాబాద్ జిల్లా(ఆకాంక్ష న్యూస్) :
కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలో అడవి పంది దాడిలో మహిళా కూలీ దుబ్బుల లక్ష్మీ (55) ప్రాణాలు కోల్పోయారు. బాలాజీ అనుకోడ గ్రామానికి చెందిన లక్ష్మీ, పొలం పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా, మార్గ మధ్యంలో ఉన్న చెట్ల పొదల నుంచి వచ్చిన అడవి పంది ఆకస్మాత్తుగా దాడి చేసింది. ఈ దాడిలో ఆమె తీవ్రంగా గాయపడింది. వెంటనే గ్రామస్తులు స్పందించి ఆమెను కాగజ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు. కానీ చికిత్స పొందుతూనే ఆమె ఆరోగ్యం విషమించడంతో బుధవారం సాయంత్రం మృతి చెందారు. ఈ ఘటనతో ఆమె కుటుంబ సభ్యులు తీవ్ర శోకంలో మునిగిపోయారు. దుబ్బుల లక్ష్మీ మరణంపై గ్రామస్థులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అడవి పంది దాడిలో మృతి చెందిన లక్ష్మీ కుటుంబానికి నష్టపరిహారం అందజేయాలని అటవీ శాఖను డిమాండ్ చేశారు.

## జ్యోతిబాపురావు పూలే గురుకుల పాఠశాలలో విద్యార్థుల నిరసన...

డిప్యూటీ వార్డెన్ రజిత, సూపర్‌వైజర్ నవీన్‌లు సస్పెండ్....

పాఠశాల ప్రిన్సిపల్‌తో పాటు వార్డెన్ హౌజ్ మాస్టర్‌కు షోకాజ్ మెమోలు జారీ...



నాగర్‌కర్నూల్ జిల్లా(ఆకాంక్ష న్యూస్) :
ఉండవెల్లి మండలం అలంపూరు చౌరస్తాలోని మహాత్మా జ్యోతిబాపు రావు పూలే గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరతపై విద్యార్థులు నిరసనకు దిగారు. పాఠశాలలో తాగునీ రు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ, పదో తరగతి విద్యార్థులు కలెక్టర్‌ను కలుసుకోవాలని ఏకంగా ఏడు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ కలెక్టరేట్‌కు బయలుదేరారు. వీరిలోని సమర్పణను పోలీసులు, అధికారులు అడ్డగించినా వారు తమ పాదయాత్ర కొనసాగించారు. చివరకు పోలీసులు మధ్యస్థం కలిగి విద్యార్థులను డీసీఎంలో ఎక్కించి పాఠశాలకు తిరిగి పంపించారు. అనంతరం విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సీఐ రవిబాబు, తాసీల్దార్లు ప్రభాకర్, జ్యోషి హాజరై విద్యార్థుల సమస్యలను వివరంగా విన్నారు. విద్యార్థులు తమ సమస్యలను వర్ణిస్తూ, బిల్డింగ్ యజమాని ధర్మారెడ్డి తరచూ పాఠశాలలో ఉండి వారిపై దుర్వినియోగానికి పాల్పడుతున్నారని, కనీస వసతులు కల్పించకుండా వేధింపులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేశారు. మొత్తం 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు 635 మంది విద్యార్థులు అక్కడ చదువుతున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ తీవ్రంగా స్పందించారు. సమస్యలపై నిర్లక్ష్యం వహించిన డిప్యూటీ వార్డెన్ రజిత, సూపర్‌వైజర్ నవీన్‌ను వెంటనే సస్పెండ్ చేశారు. పాఠశాల ప్రిన్సిపల్‌తో పాటు వార్డెన్ హౌజ్ మాస్టర్‌కు షోకాజ్ మెమోలు జారీ చేశారు. సీఐ రవిబాబు మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలపై పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపించనున్నామని, త్వరితగతిన సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ....

ముస్తాబాద్(ఆకాంక్ష న్యూస్) : రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ముస్తాబాద్ మండలంలోని నామాపూర్ గ్రామంలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా స్కూల్‌లోని తరగతి గదులు, టాయిలెట్లు, స్టోర్‌రూమ్‌లను స్వయంగా సందర్శించి పరిశీలించారు. విద్యార్థులతో హిందీ, ఇంగ్లీష్ పాఠాలు చదివించారు. స్కూల్‌లో విద్యార్థుల హాజరు వివరాలను పరిశీలించి, అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. తనిఖీ సందర్భంగా మండల విద్యాధికారి కూడా కలెక్టర్‌తో పాటు పాల్గొన్నారు. విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ప్రతి పాఠశాలలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని కలెక్టర్ తెలిపారు.

## చెత్త వేయడంపై దుకాణదారులకు జరిమానా....



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :
రామగుండం నగర పాలక సంస్థ అధికారులు గురువారం పారిశుద్ధ్య ఉల్లంఘనపై కఠినంగా స్పందించారు. ఫైవ్ ఇంక్ లైన్ చౌరస్తా వద్ద మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఊడ్చి వెళ్లిన వెంటనే, కొందరు దుకాణదారులు అక్కడే చెత్త వేయడం గుర్తించిన అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మరియు కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు, ఆరుగురు షాపు యజమానులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున జరిమానాలు విధించామని సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం తెలిపారు. తడి, పొడి చెత్తను వేరు చేసి, మున్సిపల్ వాహనాలకు అందించాలంటూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇక వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అనేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. పవర్ హౌజ్ కాలనీలో పిచ్చి చెట్లు, పొదలు తొలగించగా, రఘుపతిరావు నగర్‌లో వాల్ పెయింటింగ్స్ నిర్వహించారు. గాంధీనగర్ ప్రాంతంలో శిధిలావస్థలో ఉన్న కట్టడాలను తొలగించారు. ఇంకా కొన్ని భవనాలకు ఖాళీ చేయాలంటూ హెచ్చరిక నోటీసులు జారీ చేశారు. అలాగే, రెవెన్యూ విభాగం ఆధ్వర్యంలో కొత్తగా నిర్మిత ఇళ్లను గుర్తించి కొలతలు నమోదు చేశారు. ఈ కార్యక్రమాల్లో టీపీఓ నవీన్, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్, జవాన్లు సుగుణాకర్, యూసఫ్, ఆడెపు శ్రీనివాస్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి...

– సుప్రీంకోర్టు కీలక ఆదేశం...



న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) :
పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. మూడు నెలల లోపు ఎమ్మెల్యేల అనర్హతపై తుది నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ శాసనసభ స్పీకర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధిస్తూ తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు, ఏండ్ల తరబడి ఫిరాయింపుల పిటిషన్లు పెండింగ్‌లో ఉంచడాన్ని తప్పుబట్టింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు న్యాయస్థానమే అనర్హత వేటు వేయాలన్న అభ్యర్థనను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం తోసిపుచ్చింది. అలాగే హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ స్పీకర్ అధికారాలపై తుదితీర్పు ఇచ్చే హక్కు తమకుందని స్పష్టం చేసింది. 2023 నవంబర్‌లో కారు గుర్తుపై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన నేపథ్యంలో, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు కేపీ వివేకానందగౌడ్, పాడి కౌశిక్ రెడ్డి లు వేసిన పిటిషన్లపై మూడు రోజులపాటు వాదనలు జరిగాయి. ఈ మేరకు ఏప్రిల్ 3న తుది తీర్పును రిజర్వులో ఉంచిన ధర్మాసనం, ఇప్పుడు స్పష్టమైన ఆదేశాలు వెలువరించింది. అంతే కాకుండా, పార్లమెంటే పార్టీ ఫిరాయింపు అంశంపై స్పష్టమైన చట్టాన్ని రూపొందించాలని కూడా సుప్రీంకోర్టు సూచించింది. అక్టోబర్ 31వ తేదీలోపు స్పీకర్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉండటంతో, తాజా తీర్పు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## కామారెడ్డి జిల్లా బిచ్కుందలో అక్రమ ఇసుక రవాణా: రెండు ట్రాక్టర్లు సీజ్



కామారెడ్డి(ఆకాంక్ష న్యూస్) :
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపల్ కేంద్రంలో అనుమతులు లేకుండా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు. మంజీరా పరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్టు గుర్తించిన బిచ్కుంద ఎస్ఐ మోహన్ రెడ్డి దాడి నిర్వహించి ఈ ట్రాక్టర్లను పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సంబంధిత వారిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మోహన్ రెడ్డి మాట్లాడుతూ%ొ% మంజీరా నది పరివాహక ప్రాంతం నుంచి అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో కూడా ఎవరు చట్ట విరుద్ధంగా ఇసుకను తరలించినా మినహాయింపు ఉండదన్నారు. ఇలాంటి అక్రమాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## ఏ ఐ ఎస్ బి ,లో ఈర్ల రామచందర్ తో పాటు పలువురు విద్యార్థుల చేరిక.

ఏఐఎస్ బి కండువా కప్పి సంఘంలో కి ఆహ్వానించిన రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్...




గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :
ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం అయిన అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ.ఐ.ఎస్.బి లో రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన ఈర్ల రామచందర్ ఏ .ఐ.ఎస్. బి రాష్ట్ర నాయకులు అతికం రాజశేఖర్ నేతృత్వంలో ఈరోజు సుమారు 50 మంది కార్యకర్తలతో పాటు ఆయన పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో ఏ.ఐ.ఎస్.బి విద్యార్థి సంఘంలో చేరారు ఈ చేరికల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ పాల్గొని కండువా కప్పి సంఘంలో కి ఆహ్వానించారు ఈ సందర్భంగా హకీమ్ నవీద్ మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ.ఐ.ఎస్.బి 1951 జూన్ 25 తేదీన కలకత్తా లో ఏర్పడింది నాటి నుండి నేటి వరకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాల సాధనకై భారత దేశ పుర నిర్మాణం కోసం విద్యార్థులలో నేతాజీ ఆలోచన విధానాన్ని తీసుకువెళ్తూ రాష్ట్రం కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై గత 75 సంవత్సరాలుగా భారతదేశంలో విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అని ఆరోపించారు. ముఖ్యంగా గత నాలుగు ఐదు ఏళ్ళుగా రాష్ట్రంలో విద్యార్థులకు 8000 కోట్ల రూపాయల స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్లు పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేకున్నా మరోవైపు కార్పొరేట్ పాఠశాలలు లక్షల రూపాయలు ఫీజులు దోచుకుంటున్న ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగా సమస్యలను పరిష్కరించడంలో పూర్తి వైఫల్యం చెందిందని కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చేయడంలో వైఫల్యం చెందిందని ఆరోపించారు. తక్షణమే రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్నటువంటి పెండింగ్ స్కాలర్షిప్ విడుదల చేస్తూ సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలను ప్రభుత్వ పాఠశాలలున్న సమస్యలను అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీ ఉన్నటువంటి జూనియర్ లెక్చరర్ల పోస్టులను బదిలీ చేస్తూ ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని హకీమ్ నవీద్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈర్ల రామచందర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఏ.ఐ.ఎస్.బి బలోపేతానికి కృషి చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కలివేణి కోటేష్, శివ కృష్ణ, లడ్డు, విక్రం, రమేష్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లాలో విద్యార్థుల నిరసన ర్యాలీ...

## ప్రభుత్వం బోధనా రుసుములు విడుదల చేయకపోవడంపై ఏఐఎస్ఎఫ్ ఆగ్రహం




కరీంనగర్(ఆకాంక్ష న్యూస్) :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బోధనా రుసుములు (ఫీజు రీయింబర్స్మెంట్), ఉపకార వేతనాలు విడుదల చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో 'హలో విద్యార్థి.. చలో కలెక్టరేట్' పేరుతో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలసి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి, అక్కడ ధర్నా చేపట్టారు. ర్యాలీలో మాట్లాడిన మణికంఠ రెడ్డి, "రాష్ట్రంలో ప్రభుత్వం మారినా పాలనలో మార్పు రాలేదు. రేవంత్ రెడ్డి మాటలకు చేతలకు పొంతన లేదు. విద్యార్థులపై వివక్ష చూపిన ప్రభుత్వాలు ఎన్నడూ మనుగడ సాధించలేదని వ్యాఖ్యానించారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల వల్ల విద్యాసంస్థలు నిర్వధిక బంద్‌లు చేసినా ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. 19 నెలల కాంగ్రెస్ పాలనలో విద్యార్థులకు ఒరిగిందేమీ లేదని, సంక్షేమ హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ వంటి ఘటనలపై కూడా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణలో విద్యార్థులు చదవాల్సిన వారు రోడ్డెక్కి నిరసనలకే పరిమితమవుతున్నారని, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి నియమించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. అలాగే కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ కేంద్రంగా ఒక ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని, దీని ద్వారా జిల్లా విద్యార్థులకు ఉన్నత విద్య మరింత చేరువఅవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామారా వెంకటేష్, మచ్చ రమేష్, మామిడిపల్లి హేమంత్, కేశబోయిన రాము యాదవ్, కనకం సాగర్, లద్దునూరి విష్ణు, కసిరెడ్డి సందీప్ రెడ్డి, బొల్లి సాయికృష్ణ, బోయిన విష్ణు, శ్రావణ్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ల పనితీరుపై సమీక్ష నిర్వహించిన అడిషనల్ డీజీపీ అబిలాష్ బిస్త్...



పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) :
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో అన్ని విధులు సమర్థవంతంగా నిర్వహించాలని అడిషనల్ డీజీపీ అబిలాష్ బిస్త్ సూచించారు. బుధవారం పెద్దపల్లి డీసీపీ కార్యాలయంలో డీసీపీ, ఏసీపీ, ఎస్‌హెచ్ఓలు, మహిళా పోలీస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాదు నుంచి విచ్చేసిన ఆర్బివిఆర్ఆర్ డైరెక్టర్ అబిలాష్ బిస్త్‌కు పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ మొక్కను అందిస్తూ స్వాగతం పలికారు. అనంతరం ఏఆర్ సాయిదా దళం గౌరవ వందనం అందజేసింది. సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్‌లలో డ్యూటీలు, పోస్టింగ్‌లు, సెలవులు, విధుల నిర్వహణ, పని ప్రదేశంలో ఎదురవుతున్న సమస్యలు, కుటుంబ సంబంధిత అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మహిళా సిబ్బంది పురుషులతో సమానంగా అన్ని విధుల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. పిటిషన్ ఇన్‌క్వైరీలు, పెట్రోలింగ్, నైట్ డ్యూటీలు, కోర్టు, స్టేషన్, బయట డ్యూటీల్లో భాగస్వామ్యం కావాలని సూచించారు. మహిళా సిబ్బందికి డ్రైవింగ్ శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన స్కూటీలు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనరెడ్డి, 2 టౌన్ సీఐ ప్రసాద్ రావు, పలువురు ఎస్ఐలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా పాలకుర్తిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ....

### టీబీ వ్యాధిగ్రస్తులను నవంబర్ లోపు గుర్తించండి: కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పాలకుర్తి,రామగుండం (ఆకాంక్ష న్యూస్) :పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు. వార్డులు, ల్యాబ్‌లు, ఔషధాల నిల్వలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల పరిధిలోని టీబీ వ్యాధిగ్రస్తులను నవంబర్ లోపు పూర్తిగా గుర్తించి, వారికి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అలాగే ఎన్సీడీ సర్వే ద్వారా గుర్తించిన షుగర్, బీపీ వ్యాధిగ్రస్తులకు మందుల వాడకం పై రెగ్యులర్ ఫాలోఅప్ అవసరమని తెలిపారు. ఆరోగ్య కేంద్ర పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, వచ్చిన ప్రతి రోగికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్లకు సూచించారు. కేంద్రంలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ తనిఖీలో జిల్లా వైద్యాధికారులు డాక్టర్ సరళి, డాక్టర్ లక్ష్మీ భవాని తదితరులు పాల్గొన్నారు.

# పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌజ్ నిర్వహణ



ఓదెల,పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) :
పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌజ్ కార్యక్రమం వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ డి.రమేష్ స్థానిక విద్యార్థులకు స్టేషన్ వ్యవస్థపై విస్తృత అవగాహన కల్పించారు. పోలీస్టేషన్‌లో ఉండే రిసెప్షన్ విధానం, కేసు డైరీలు, ఆయుధాల వాడకం, షీటీమ్స్ విధులు, గంజాయి వాడకానికి సంబంధించిన అనర్థాలు, సైబర్ మోసాలపై విద్యార్థులను వివరంగా అవగాహన కల్పించారు. అలాగే నేర నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలు, దొంగతనాలపై శిక్షలు, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్రను వివరిస్తూ, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్, కంట్రోల్ రూమ్ పరికరాలు, కమ్యూనికేషన్ మ్యాన్‌ప్యాక్ సెట్‌ల వాడకంపై ప్రాథమిక సమాచారం ఇచ్చారు. గంజాయి, మత్తు పదార్థాల వాడకానికి బానిసవుతున్న యువత ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని, వాటి వల్ల జీవితాలు నాశనం కావడంతోపాటు కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఎస్ఐ హెచ్చరించారు. విద్యార్థులు అసహజ అలవాట్లకు దూరంగా ఉండాలని, చట్టాల పట్ల గౌరవం కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓదెలలో ఏపీఎం మెండి లతా మంగేశ్వరికి ఘన సన్మానం...



ఓదెల,పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్):
పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్‌గా (ఏపీఎం) పనిచేస్తున్న మెండి లతా మంగేశ్వరి కి ఘనంగా వీడ్కోలు సన్మానం నిర్వహించారు. 2017 సంవత్సరంలో ఓదెల ఏపీఎంగా బాధ్యతలు చేపట్టిన లతా మంగేశ్వరి, పదేండ్లకు పైగా సమర్థవంతంగా సేవలందించిన అనంతరం బదిలీపై రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలానికి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఓదెల మండలంలోని గ్రామ సమైక్యల అధ్యక్షులు, గ్రామ సంఘం అసిస్టెంట్లు, సిబ్బంది ఆమెను శాలువాలతో సన్మానించి, సేవల్ని గుర్తించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సురేంద్ర, రాము, సీసీలు మారెల్ల శ్రీనివాస్, మల్లయ్య, కొమురయ్య, విజయరాజకుమారి, స్త్రీనిధి మేనేజర్ ప్రభాకర్, పవన్, భవాని, రమేష్, రాము, మండల సమైక్య పాలకవర్గ సభ్యులు ఆలేటి స్వప్న రెడ్డి, పి. అనూష, జె. అనూష, వివో అధ్యక్షురాలు, వివోఏలు పాల్గొన్నారు. సేవలో నిబద్ధతను చాటిన లతా మంగేశ్వరి బదిలీపై వెళ్లడంపై మండల ప్రజలు అభినందనలు తెలిపి, కొత్త నియోజకవర్గంలో ఆమెకు మరింత గుర్తింపు లభించాలని ఆకాంక్షించారు.

# వికారాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పనులకు వేగం పెంచండి...

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశం




వికారాబాద్(ఆకాంక్ష న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. గురువారం వికారాబాద్ కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్... వికారాబాద్, తాండూర్, పరిగి, కొడంగల్ మున్సిపాలిటీల పరిధిలో జరుగుతున్న నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. సొంత ఇల్లు ఉండటం అనేది వ్యక్తి జీవితంలో ఒక గుర్తింపు" అని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 11,785 ఇళ్లు మంజూరు కాగా... వాటిలో 5,778 గ్రౌండింగ్ అయ్యాయని, 882 ఇండ్లు పూర్తయ్యాయని వివరించారు. గతంలో బిల్లులు తీసుకున్న లబ్ధిదారులకు మరోసారి అవకాశం లేదని స్పష్టం చేశారు. స్లాబు లెవల్ వరకు వచ్చిన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పనులకు బిల్లులు జమ చేశామని తెలిపారు. వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణ పనులకు వేగం తీసుకురావాలని మున్సిపల్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రగతి కోసం అధికారులు మరింత చొరవ చూపాలని సూచించారు.

# ఉద్యమకారుల అమరవీరుల స్థూపం వద్ద వినతిపత్రం...

### అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...



ఓదెల,పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్) :
రాష్ట్ర ప్రభుత్వంతో తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం కలగాలని కోరుతూ, ఆగస్టు 2న శనివారం సాయంత్రం 3 గంటలకు పెద్దపల్లి కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద వినతిపత్రం కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేస్తామని, ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి తగిన రీతిలో ఆదుకోవాలని కోరనున్నట్టు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ విలేకరుల సమావేశంలో తెలిపారు. అన్ని జిల్లాల నుంచి ఉద్యమకారులు భారీగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, తమ ఐక్యతను ప్రదర్శించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు కందుల సదాశివ్, కారక మోహన్ రెడ్డి, కందుల అశోక్ పటేల్, అమ్ముల మల్లయ్య, మేరా శంకరయ్య, పెండం చేరాలు, జంగం కొమరయ్య, మాటూరి రాజు, బండారి చంద్రయ్య, మాటూరి అంజయ్య, తొట్ల కొమురయ్య, కర్రే లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ఉల్లంఘనపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం

### ఓదెలలో స్కూల్ బస్సుల తనిఖీ చేసిన ఎస్ఐ దీకొండ రమేష్..




ఓదెల,పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) :
పెద్దపల్లి జిల్లాలోని ఓదెల మండల కేంద్రంలో స్కూల్ బస్సుల తనిఖీలు నిర్వహించిన పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన తనిఖీల్లో భాగంగా బస్సుల ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్, ఫైర్ సేఫ్టీ కిట్, ఫస్ట్ ఎయిడ్ కిట్ వంటి కీలక పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ... విద్యార్థులను తీసుకెళ్లే బస్సులను తప్పనిసరిగా శ్రమయోగ్యమైన స్థితిలో ఉంచాలని, డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలన్నారు. అటెండర్ లేని బస్సులు, ఇన్సూరెన్స్ లేకపోవడం, అనుమతులు లేకుండా నడపడం వంటి ఉల్లంఘనలపై కేసులు నమోదు చేస్తామన్నారు. పాఠశాల బస్సుల్లో విద్యార్థుల సంఖ్య పరిమితికి మించకూడదని, మద్యం సేవించి వాహనం నడిపే డ్రైవర్లపై తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థలు బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవన్నారు.

# పంత్ రికవర్ కావడానికి కనీసం 6 వారాల సమయం పట్టొచ్చు



పంత్ రీహ్యాబిలిటేషన్ ప్రాసెస్ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. 'నేను కోలుకోవాలని అభిమానుల నుంచి వస్తున్న విషెస్‌లు, వారు చూపిస్తున్న ప్రేమను అభినందిస్తున్నా. మీ దీవెనలే నాకు కొండంత బలాన్ని అందించి, నాలో ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయి. క్రమంగా నా కాలి గాయాన్ని నయం చేసుకునే పనిలో పడ్డాను. ఫ్రాక్చర్ పూర్తిగా నయం కాగానే రీహ్యాబిలిటేషన్ మొదలు పెడతాను. ఓపికగా ఉంటూ రొటీన్‌లను పాలో అవుతూ గాయం నుంచి కోలుకోవడానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాను. దేశానికి ఆడటమనేది నా జీవితంలోనే గర్వకారణమైన సందర్భం. నేనెంతో ప్రేమించే ఆటను ఆడేందుకు వేచిచూడలేకపోతున్నాను' అని పంత్ నోట్ షేర్ చేశాడు. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ స్టార్ట్ కానుంది. అప్పటి వరకు ఫిట్‌నెస్ సాధించాలనే పట్టుదలతో పంత్ ఉన్నాడు. అతడు రికవర్ కావడానికి నెలన్నర సమయం పట్టినా, ఆలోగా కోలుకుంటే టీ20 ఫార్మాట్‌లో జరిగే ఆసియా కప్‌కి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అందులోనూ ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో మ్యాచ్‌లు ఉన్నాయి. ఈ హైవోల్టేజ్ మ్యాచ్‌ల్లో తన పవర్ చూపించాలనే పట్టుదల మీద పంత్ ఉన్నాడు. అయితే, ప్రస్తుత టీ20 జట్టులో పంత్ ఉండట్లేదు. అతడి ప్లేస్‌లో సంజు శాంసన్ వికెట్ కీపర్ బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. కానీ సంజూ పెద్దగా సక్సెస్ అవ్వట్లేదు. దీంతో పంత్ తిరిగి టీ20 స్క్వాడ్‌లోకి వచ్చే అవకాశం ఉంది. పంత్ సంకల్పం గురించి కొత్తగా చెప్పడానికి ఏం లేదు. ఘోర ప్రమాదం నుంచి బయటపడి ఊహించని విధంగా రీఎంట్రీ ఇచ్చాడు. ఏ ఫార్మాట్‌లో ఆడినా రికార్డులు బ్రేక్ చేస్తున్నాడు. ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్టులో 37 పరుగుల వద్ద రివర్స్ స్వీప్ ఆడబోయి కాలికి గాయం చేసుకున్నాడు. గాయం పెద్దదైనా రెండో రోజు టీమ్ అవసరాల కోసం కుంటుకుంటూనే క్రీజులోకి వచ్చాడు. హాఫ్ సెంచరీ పూర్తి చేసి టీమిండియా స్కోర్ బోర్డ్‌ని 350 పరుగులు దాటించాడు. ఈ టెస్టుని డ్రాగా ముగించడంలో పంత్ చేసిన పరుగులు కూడా కీలకంగా మారాయి. అవసరమైతే, రెండో ఇన్నింగ్స్‌లో కూడా పంత్ బ్యాటింగ్‌కి వచ్చేవాడేనని క్రికెట్ మాజీలు చెబుతు న్నారు .మూడో టెస్టులో వికెట్ కీపింగ్ చేస్తుండగా పంత్ ఎడమచేతి

బొటనవేలికి గాయ మైంది. దీంతో ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ చేశాడు. నాలుగో టెస్టులోనూ అతడే కీపర్‌గా ఉన్నాడు. ఇప్పుడు ఇంగ్లాండ్ టూర్ నుంచి పంత్ ఔట్ కావడంతో ఐదో టెస్టులో ధ్రువ్ జురెల్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ చివరి టెస్టు జులై 31 నుంచి లండన్‌లోని ఓవల్ స్టేడియంలో ప్రారంభం కానుంది.




# విజయమే లక్ష్యంగా బరిలోకి ఇండియా

ఇంగ్లాండ్ తో జరుగుతున్న ఆఖరిదైన ఐదో టెస్టులో భారత్ తొలుత బ్యాటింగ్ చేయనుంది. టాస్ నెగ్గిన ఇంగ్లాండ్ జట్టు కెప్టెన్ ఒల్లీ పోప్ బౌలింగ్.. ఎంచుకున్నాడు. ఇక ఈ మ్యాచ్ లో ఎలాగైనా నెగ్గాలనే టార్గెట్ తో టీమిండియా బరిలోకి దిగుతోంది. ముఖ్యంగా ఈ మ్యాచ్ కోసం ఇరుజట్లు చాలా మార్పులు చేశాయి. భారత జట్టు గాయపడిన వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్ ను ఆడిస్తోంది. అలాగే పేసర్లలో స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా, అన్షుల్ కాంబోజ్ స్థానంలో ప్రసిధ్ క్రిష్ణ, ఆకాశ్ దీప్.. శార్దూల్ ఠాకూర్ స్థానంలో కరుణ్ నాయర్ ను ఆడిస్తోంది. మరోవైపు ఇప్పటికే ప్లేయింగ్ లెవన్ ను ప్రకటించిన ఇంగ్లాండ్ జట్టు నాలుగు మార్పులు చేసింది. ఈ మ్యాచ్ లో విజయం సాధించి ఐదు టెస్టుల అండర్సన్ -టెండూల్కర్ ట్రోఫీని 3-1 తో కైవసం చేసుకోవాలని ఇంగ్లాండ్ భావిస్తోంది. మరోవైపు నాలుగో టెస్టును అద్భుత పోరాటంతో డ్రాగా ముగించిన భారత్.. సమరోత్సాహంతో ఈ టెస్టును కూడా నెగ్గి, సిరీస్ ను 2-2తో కైవసం చేసుకోవాలని పట్టుదలగా ఉంది. ఈ మ్యాచ్ లో ఇంగ్లాండ్ కు చాలా ఎదురుదెబ్బలు తగిలాయి. సిరీస్ లో 17 వికెట్లతో లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచిన రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ గాయం కారణంగా దూరమయ్యాడు.

గత మ్యాచ్ లో తను భారీ సెంచరీ (140) కూడా చేశాడు. అలాగే ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. అలాగే తన భిన్న వ్యూహాలతో టీమ్ ను నడిపించాడు. అలాంటి ఆటగాడు దూరం కావడంతో ఇంగ్లాండ్ వెనుకంజలో నిలిచింది. ఇక భీకర పేసర్ జోఫ్రా ఆర్చర్ కూడా గాయం కారణంగా దూరమయ్యాడు. నాలుగో టెస్టులో ఆడిన లియామ్ డాసన్, బ్రైడెన్ కార్స్ లను కూడా తప్పించారు. ఈ నలుగురి స్థానంలో జాకబ్ బెతెల్, జోష్ టంగ్, జేమీ ఒవర్టన్, గస్ అట్కిన్సన్ లు ఆడుతున్నారు. ఇక ఈ మ్యాచ్ లో కెప్టెన్ గా ఒల్లీ పోప్ బరిలోకి దిగుతున్నాడు. పిచ్ పై గ్రాస్ ఎక్కువగా ఉంది. దీంతో నలుగురు జెన్యూన్ పేసర్లతో బరిలోకి దిగుతోంది. స్పెషలిస్టు పేసర్ గా లేకుండానే ఆడుతోంది.గత మ్యాచ్ లో ప్రత్యర్థికి 311 పరుగుల ఆధిక్యం సమర్పించుకుని, 0-2తో నిలిచిన దశలో అద్భుతంగా పోరాడి ఆ మ్యాచ్ ను డ్రాగా ముగించింది.

శుభమాన్ గిల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ సెంచరీలతో అదరగొట్టారు. అలాగే కేఎల్ రాహుల్ 90 పరుగులతో సత్తా చాటాడు. ఇక ఈ మ్యాచ్ లో గతానికి భిన్నంగా పేస్ వికెట్ ను రూపొందించారు. దీంతో ఈ మ్యాచ్ లో భారత్ ఎలా ఆడుతుందా..? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇక చివరి సారి ఇక్కడ ఆడినప్పుడు భారత్ అద్భుత విజయాన్ని సాధించింది. దాన్ని స్ఫూర్తిగా తీసుకుని, ఈ మ్యాచ్ లో సత్తా చాటాలని ఇండియా భావిస్తోంది.

# ఐదో టెస్టు నుంచి బుమ్రా ఔట్




ఇంగ్లాండ్?తో జరగబోతున్న కీలకమైన ఐదో టెస్టుకు ముందు బూమ్రా వార్త టీమ్ ఇండియాను కలవరపెడుతోంది. ఓవల్ వేదికగా జరగనున్న ఈ చివరి మ్యాచ్?కు టీమ్ ఇండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ దూరమయ్యే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు తెలిపాయి. బుమ్రా స్థానంలో ఆకాశ్ దీప్?కు ప్లేయింగ్ ఎలెవన్?లో చోటు దక్కే ఛాన్స్?లు ఉన్నాయని పేర్కొన్నాయి.జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలని బీసీసీఐ వైద్య బృందం సలహా ఇచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే వెన్ను గాయం తిరగబెట్టకుండా ఉండడం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బుమ్రాకు రెస్ట్ ఇవ్వాలని సూచించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో యార్కర్ స్పెషలిస్ట్ ఐదో టెస్టుకు దూరం కానున్నట్లు సమాచారం.అంతకుముందు టీమ్ ఇండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ జట్టు కూర్పుకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశాడు. ఐదో టెస్టులో జట్టు కూర్పుపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నాడు. బుమ్రాతో సహా అందరూ బౌలర్లు ఫిట్?గా ఉన్నారని పేర్కొన్నాడు. చివరి టెస్టులో బుమ్రా ఆడతాడా? లేదా అనే దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశాడు. ఆఖరి మ్యాచ్?లో ఎవరు ఆడినా దేశం కోసమేనని అభిప్రాయపడ్డాడు. అంతలోనే బుమ్రా ఐదో టెస్టుకు దూరం కానున్నాడనే వార్తలు టీమ్ ఇండియా ఫ్యాన్స్ ను ఒకింత ఆందోళనకు గురిచేస్తున్నాయి.కాగా, ఇంగ్లాండ్?తో ఐదు టెస్టుల సిరీస్?లో బుమ్రా అన్ని మ్యాచ్?లు ఆడదని బీసీసీఐ ముందుగానే ప్రకటించింది. లీడ్స్, ట్రాఫోర్డ్, మాంచెస్టర్?లో జరిగిన టెస్టులు ఆడిన బుమ్రా, ఎడ్జ్ బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్టుకు దూరంగా ఉన్నాడు. ఆ టెస్టులో బుమ్రా స్థానంలో దిగిన ఆకాశ్ దీప్ అదరగొట్టాడు. ఏకంగా 10 వికెట్లు తీసి కూల్చి ఇంగ్లాండ్ జట్టు బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించడంతో పాటు టీమ్ ఇండియా గెలుపులో కీలక పాత్ర వహించాడు. ఇప్పుడు ఆఖరి టెస్టులో బుమ్రాలో ప్లేస్?లో ఆకాశ్ దీప్ జట్టులో చేరే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.బుమ్రా నాలుగో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్?లో 33 ఓవర్లు బౌలింగ్ చేశాడు. ఒకే ఇన్నింగ్స్?లో ఇన్ని ఓవర్లు అతడు బౌలింగ్ వేయడం ఇదే తొలిసారి. 33 ఓవర్లలో 103 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. ఒక టెస్ట్ ఇన్నింగ్స్ లో 100కి పైగా పరుగులు ఇవ్వడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఈ సిరీస్?లో బుమ్రా బౌలింగ్ లో వేగం కూడా బాగా తగ్గింది. 140 కి.మీ. కంటే ఎక్కువ వేగంతో వేసిన బంతుల సంఖ్య భారీగా తగ్గిపోయింది. హెడింగ్లీలో 42.7శాతం, లార్డ్స్ లో 22.3శాతం, ఓల్డ్ ట్రాఫోర్డ్ లో కేవలం 0.5శాతం బంతులను మాత్రమే 140 కి.మీ కంటే ఎక్కువ వేగంగా వేశాడు. అయితే బౌలింగ్ వేగం తగ్గినప్పటికీ, ఈ సిరీస్?లో మహమ్మద్ సిరాజ్?తో పాటు టీమ్ ఇండియా తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్?గా బుమ్రానే కొనసాగుతున్నాడు.

## లేని నిబంధనలు అమలు చేస్తున్నారు




పిచ్ క్యూరేటర్ పై గిల్ విమర్శలు

ద ఓవల్ పిచ్ క్యూరెటర్ లీ ఫోర్టిస్ పై భారత టెస్ట్ జట్టు కెప్టెన్ శుభమాన్ గిల్ ఫైరయ్యాడు. ఈ టూర్ లో నాలుగు టెస్టులు ఆడినప్పటికీ, ఫోర్టిస్ లా వేరే ఇతర మైదాన క్యూరెటర్ ప్రవర్తించ లేదని పేర్కొన్నాడు. మంగళవారం పిచ్ ను పరిశీలిస్తున్న భారత బృందం దగ్గరికి వచ్చిన ఫోర్టిస్.. పిచ్ ను రెండున్నర మీటర్ల దూరం నుంచి పరిశీలించాలని సూచించాడు. అలాగే గ్రౌండ్ మధ్యలోకి కూలింగ్ బాక్స్ తీసుకు రావద్దని కాస్త రూడ్ గా ప్రవర్తించాడు. దీంతో భారత హెడ్ కోచ్ గౌతం గంభీర్, ఫోర్టిస్ మధ్య వాగ్వాదం జరిగిన సంగతి తెలిసిందే. తామెప్పటి నుంచే క్రికెట్ ఆడతున్నామని, రూల్స్ విషయం తమకు చెప్పవద్దని గంభీర్ కాస్త ఘాటూగా బదులిచ్చాడు. దీనికి సంబంధించిన ఫూటేజీ సోషల్ మీడియాలో వైరలైంది. మాజీ క్రికెటర్లతో సహా,క్రికెట్ అభిమానులు ఈ సంఘటనపై షాకయ్యారు. గతంలో ఏ పిచ్ క్యూరెటర్ కూడా ఈ విధంగా ప్రవర్తించాలేదని మండి పడుతున్నారు. ఇక తాజాగా ఈ ఘటనపై గిల్ మాట్లాడుతూ.. తనకు తెలిసినంత వరకు పిచ్ ను రెండున్నర మీటర్ల దూరం నుంచి పరిశీలించాలనే రూల్ లేదని పేర్కొన్నాడు. తాము మాములు షూలను మాత్రమే ధరించామని, ఫోర్టిస్ ఇలా చెప్పడం సరికాదని వ్యాఖ్యానించాడు. స్పైక్స్ ఉన్న షూలను వేసుకున్నట్లయితే పిచ్ పాడయ్యే అవకాశం ఉంటుందని, తాము మాత్రం రబ్బర్ స్పైక్స్ లేదా బేర్ ఫూట్ తోనే ఉన్నామని, ఫోర్టిస్ ఇలా ఎందుకు చెప్పాడో అర్థం కాలేదని తెలిపాడు.అలాగే ఇప్పటివరకు ఆడిన నాలుగు టెస్టుల వేదికల క్యూరెటర్లు ఇలా ప్రవర్తించ లేదని గుర్తు చేశాడు. ఇక తొలి రెండు టెస్టుల వరకు సాఫీగా నడిచిన ఈ సిరీస్ ను మూడో టెస్టు నుంచి కాస్త ఉద్రిక్తంగా నడిచింది. ముఖ్యంగా రెండో ఇన్నింగ్స్ లో ఆట చివర్లో ఇంగ్లాండ్ ఓపెనర్లు బ్యాటింగ్ చేయడానికి రావడానికి తాత్సారం చేయడం, పదే పదే సమయం వృథా చేయడంతో గిల్ ఫైరయ్యాడు. ఆ తర్వాత భారత బ్యాటింగ్ సమయంలోనూ ఇంగ్లాండ్ ఆటగాళ్లు స్లెడ్జింగ్ కు దిగారు. ఇక నాలుగో టెస్టు మాండేటరీ అవర్ తర్వాత మ్యాచ్ ముగిద్దామని ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ప్రతిపాదించగా, భారత ఆటగాళ్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ తిరస్కరించారు. దీంతో ఇది కూడా వివాదానికి దారితీసింది. మొత్తానికి గత రెండు టెస్టుల నుంచి సిరీస్ హాట్ హాట్ గా సాగుతోంది. తాజాగా దీనికి తోడు పిచ్ క్యూరెటర్ వివాదం అగ్నికి ఆజ్యం పోసినట్లయ్యింది. ఇక పిచ్ వివాదంపై స్పందించేందుకు బెన్ స్టోక్స్ నిరాకరించడం కొసమెరుపు. తనకు అసలు ఈ ఇష్యూ గురించి తెలియదని, తను అక్కడ లేనని మాట దాటేశాడు.

# ప్రో కబడ్డీ లీగ్ కు రంగం సిద్ధం




ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్ ఘనంగా ప్రారంభమయ్యేందుకు రంగం సిద్ధమైంది. ఈసారి నాలుగు వేదికల్లో టోర్నీని నిర్వహించేందుకు ప్లాన్ రెడీ చేశారు నిర్వాహకులు. ఆగస్టు 29 నుంచి ప్రారంభం కానున్న ఈ లీగ్‌లో వైజాగ్, జైపూర్, చెన్నై, ఢిల్లీ అంతటా 12 జట్లు ట్రోఫీ కోసం తలపడతాయి. ఈ టోర్నమెంట్ ఆగస్టు 29న వైజాగ్‌లోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానుంది. ఆరంభ మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్, తమిళ్ తలైవాస్ మధ్య మ్యాచ్ జరగనుంది. అదే రోజు రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణేరి పల్టన్స్ తలపడనున్నాయి. అయితే ఈ మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రో కబడ్డీ లీగ్ నిర్వాహకులు విడుదల చేశారు. దాదాపుగా ఏడేళ్ల తర్వాత వైజాగ్ వేదికగా కబ్బడ్డీ మ్యాచ్‌లు జరగనున్నాయి. దీంతో కబ్బడ్డీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే హెూమ్ టీమ్ అయిన తెలుగు టైటాన్స్ 2018లో చివరిసారిగా ఆరోస్థానాన్ని చేరినా.. ఆ తర్వాత జరిగిన అన్ని సీజన్లలో టేబుల్‌ల్లో అట్టడుగుకే పరిమితమైంది. ఈసారైనా బలంగా సత్తా చాటాలని తెలుగు టైటాన్స్ జట్టు ప్రణాళికలు రచిస్తుంది. వైజాగ్‌లో మ్యాచ్‌లు ముగిసిన తర్వాత రెండో భాగం జైపూర్ లోని ఇండోర్ హాల్‌లో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. మూడో దఫా చెన్నై.. చివరిగా ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఢిల్లీ వేదికగా జరగనున్నాయి. ప్రస్తుతం లీగ్ షెడ్యూల్ విడుదల చేసిన ప్రో కబ్బడ్డీ లీగ్ నిర్వాహకులు.. ప్లే ఆఫ్స్ షెడ్యూల్‌ను త్వరలోనే రిలీజ్ చేయనున్నారు. ఈ ప్రో కబ్బడ్డీ సీజన్ 12 ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ లేదా జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.

# ఢిల్లీ ఘాజీపూర్‌లో పుట్టినరోజు వేడుకలో ఘోర హత్య...

విషాదంగా పుట్టినరోజు వేడుక ..



ఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) :
వేడుక విషాదంగా మారింది. దేశ రాజధాని ఢిల్లీలోని ఘాజీపూర్‌లో ఓ యువకుడి పుట్టినరోజు పార్టీలో ఘర్షణ చోటుచేసుకుని హత్యకు దారి తీసింది.వివరాల్లోకి వెళ్తే... వికాస్ అనే యువకుడు స్నేహితులతో కలిసి పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న సమయంలో ఈ హృదయవిదారక ఘటన జరిగింది. ఓ ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేస్తున్న వికాస్‌కు ఇటీవలే పెళ్లి నిశ్చయమైంది. బర్త్‌డే సందర్భంగా అతడు స్నేహితులతో పార్టీ ఇచ్చిన అనంతరం స్నేహితుడు సుమిత్‌తో కలిసి లిక్కర్ షాపుకు వెళ్లాడు. అక్కడ మద్యం తీసుకుని షాపు ఎదుట రోడ్డు పక్కన కారులో మద్యం సేవిస్తున్నారు. అ సమయంలో మరో యువకుడు బైక్‌పై అక్కడికి వచ్చి, ఆగి ఉన్న వారి కారును గుద్దాడు. దీంతో చిన్నపాటి వాగ్వాదం చోటుచేసుకుంది. మాటామాటా పెరిగి, బూతులు తిట్టుకునే వరకు వెళ్ళింది. వెంటనే ఆ యువకుడు తన మిత్రులకు ఫోన్ చేయగా, ఆరుగురు వ్యక్తులు అక్కడకు చేరుకుని వికాస్, సుమిత్‌లపై ఇనుప రాడ్లతో దాడి చేశారు. అనంతరం వికాస్‌ను కత్తులతో పొడిచి హత్య చేశారు.వికాస్ అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన సుమిత్‌ను లాల్ బహదూర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆస్పత్రికి పంపారు. వికాస్ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా, ప్రధాన నిందితులతో పాటు మరికొంతమందిని అరెస్ట్ చేసినట్లు సమాచారం. ఘాజీపూర్ పేపర్ మార్కెట్ ప్రాంతంలో చోటుచేసుకున్న ఈ దారుణం స్థానికులను ఉలిక్కిపడేలా చేసింది.

## నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో వైద్యం వికటించి బాలింత మృతి....




నాగర్‌కర్నూల్ జిల్లా (ఆకాంక్ష న్యూస్) :
వైద్యం లోపంతో బాలింత మృతి చెందిన విషాద ఘటన అచ్చంపేట పట్టణంలోని ఏఎంఆర్ ఆసుపత్రిలో చోటు చేసుకుంది. ఉప్పునుంతల మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన శ్యామల బుధవారం సాయంత్రం కాన్పు కోసం ఏఎంఆర్ ఆసుపత్రికి చేరుకుంది. అక్కడ డాక్టర్ అర్చన, డాక్టర్ రామకృష్ణల నేతృత్వంలో శస్త్రచికిత్స చేయగా, ఆమె మగ శిశువుకు జన్మనిచ్చింది. అయితే ఆపరేషన్ అనంతరం అధిక రక్తస్రావం జరగడంతో పరిస్థితి విషమించింది. తక్షణమే హైదరాబాద్‌కు తరలించినా, చికిత్స పొందుతూ గురువారం ఉదయం ఆమె మృతి చెందింది.మృతదేహాన్ని అచ్చంపేటకు తీసుకొచ్చిన కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. వైద్యంలో నిర్లక్ష్యం జరిగిందంటూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటనపై సంబంధిత అధికారుల స్పందన కోరుతూ బాధిత కుటుంబం గళమెత్తుతోంది.

## బర్త్‌డే పార్టీ పేరుతో ఇంటికి పిలిచి అత్యాచార యత్నం...



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :
హైదరాబాద్‌లోని బాలానగర్‌లో ఓ యువకుడి ప్రవర్తన కలకలం రేపుతోంది. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమైన యువతిని బర్త్‌డే పార్టీ పేరుతో ఇంటికి పిలిచి, ఆమెపై అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు.బాలానగర్‌కు చెందిన జే. సిద్ధా రెడ్డి (24) అనే యువకుడు సోషల్ మీడియా వేదికగా మణికొండకు చెందిన 25 ఏళ్ల యువతితో పరిచయం ఏర్పరచుకున్నాడు. ఇద్దరూ ఫోన్ నంబర్లు మార్పిడీ చేసి తరచూ చాటింగ్, కాల్స్ ద్వారా పరస్పరం మాట్లాడుకునే వారు. ఈ క్రమంలో నిన్న తన పుట్టినరోజు ఉందని ఆమెను ఇంటికి రావాలని సిద్ధా రెడ్డి కోరాడు. ఆమె ఇంటికి రాగా, అసభ్యంగా ప్రవర్తించి అత్యాచారం చేసేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన యువతి అతడి బహిరంగ ప్రవర్తనపై నిరసన వ్యక్తం చేసి తప్పించుకుని పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.సిద్ధా రెడ్డి నల్లగొండ జిల్లాకు చెందినవాడిగా గుర్తించగా, ఆయనను అరెస్ట్ చేసి కస్టడీలోకి తీసుకున్నారు. ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ కొనసాగుతోంది.

# పాక్‌ను చేరదీస్తున్న ట్రంప్

**పాక్‌తో కలసి చమురు నిల్వల అభివృద్ధి- పాక్ ఎప్పటికైనా భారత్‌కు చమురు విక్రయించగలదని వ్యాఖ్య**



వాషింగ్టన్,జూలై31: భారత్‌పై కత్తికట్టిన ట్రంప్ పాక్‌ను దువ్వే ప్రయత్నంలో ఉన్నారు. పాకిస్తాన్ తో కలిసి చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి పనిచేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా పాకిస్తాన్ ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మవచ్చని పేర్కొన్నారు. పాకిస్తాన్ తో మేము ఇప్పుడే ఒక ఒప్పందాన్ని చేసుకున్నాం. దీని ద్వారా పాకిస్తాన్, యునైటెడ్ స్టేట్స్ వారి భారీ చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి కలిసి పనిచేస్తాయి. ఈ భాగస్వామ్యానికి నాయకత్వం వహించే చమురు కంపెనీని మేము ఎంచుకునే ప్రక్రియలో ఉన్నాము. బహుశా వారు ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మే అవకాశం ఉందని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. భారతదేశంపై 25శాతం సుంకం, భారత్, రష్యన్ సైనిక పరికరాలు, ఇంధన కొనుగోలుపై అదనపు జరిమానా ప్రకటించిన కొన్ని గంటల తర్వాత ట్రంప్ ఈ పోస్ట్ చేశారు. వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈసందర్భంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించవచ్చని వ్యాఖ్యానించారు. భారత దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన కొన్ని గంటల్లోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా, పాక్‌ల మధ్య ఒక వాణిజ్య ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ఇరుదేశాలు చమురు నిల్వలను పెంచుకోవడంలో కలిసి పనిచేస్తాయన్నారు. అందుకోసం ఒక మంచి చమురు కంపెనీని ఎంచుకునే ప్రక్రియలో ఉన్నామన్నారు. దీని కారణంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించొచ్చు అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది. ఇక, వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి అనేక దేశాల నాయకులతో మాట్లాడానని ట్రంప్ పేర్కొన్నారు. వారంతా యూఎస్‌ను సంతోషపెట్టాలని చూస్తున్నా౦న్నారు.
దేవిధంగా మరికొన్ని దేశాలు సుంకాల తగ్గింపు కోసం ప్రతిపాదనలు చేస్తున్నాయని తెలిపారు. ఇవన్నీ వాణిజ్య లోటును తగ్గించడంలో సహాయం డతాయన్నారు. ఈ ఒప్పందంపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందిస్తూ.. ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఒప్పందం భవిష్యత్తులో తమ భాగస్వా మ్యం కొనసాగేందుకు ఉపయోగ పడుతుం దన్నారు .టారిఫ్‌లు ప్రకటించిన అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. సుంకాలపై భారత్‌తో ఇంకా చర్చలు జరుపుతున్నామన్నారు. ఈసందర్భంగా మరోసారి బ్రిక్స్‌ను ప్రస్తావించారు. యూఎస్‌కు వ్యతిరేకంగా, డాలర్‌ను అణగదొక్కాలని బ్రిక్స్ దేశాలు చూస్తున్నాయని ఆరోపించారు. భారత్ కూడా ఆ కూటమిలో భాగమేనన్నారు.
కానీ, అది జరగవ్వననిస్పష్టంచేశారు. భారత ప్రధాని మోదీ తనకు మంచి స్నేహితుడని ఉద్ఘాటించారు. అయితే, వారు పెద్దఎత్తున సుంకాలు విధిస్తున్నారని ప్రస్తుతం వాటిని తగ్గించేందుకు ఆ దేశం సిద్ధమైందని పేర్కొన్నారు. మరోవైపు ట్రంప్ ప్రకటించిన సుంకాల ప్రభావంపై అధ్యయనం చేస్తున్నట్లు- భారత్ తెలిపింది. జాతీయ ప్రయోజనాలను కాపాడు కునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుం టామని స్పష్టం చేసింది.

# యూపిఐ లావాదేవీలపై ఛార్జీలు

**ఎట్టకేలకు తప్పదంటూ ప్రకటించిన ఐసిఐసిఐ?**




న్యూఢిల్లీ,జూలై31 యూపీఐ ఆధారిత లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న వేళ ఇటీవల కేంద్రం సుంకాలు విధించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. కానీ ప్రభుత్వం దీనిని తోసిపుచ్చింది. సాధారణంగా యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులపై ప్రస్తుతం ఎలాంటి ఛార్జీలు లేవు. అయితే, అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీలను ప్రవేశపెట్టనున్నట్లు- ఇటీవల వార్తలు రాగా.. కేంద్రం వాటిని కొట్టివేసింది. అయితే, గతవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు ఉండాలని అభిప్రాయపడ్డారు.ఇది ఎప్పటికీ ఉచితంగా ఉండకూడదు. దీనిపై ఛార్జీలు అవసరం. ఎవరో ఒకరు వాటిని భరించాలని అన్నారు. ఇప్పుడు చిన్నిచిన్న దుకాణాలు మొదలు మాల్స్ వరకు ప్రతిచోటా గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే లావాదేవీలే జరుగుతున్నాయి. దీంతో ఆయా పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు వసూలుచేసేందుకు ప్రైవేటు బ్యాంకింగ్ దిగ్గజం ఐసీఐసీఐ సిద్ధమైంది. యూపీఐ లావాదేవీలను ప్రాసెస్ చేస్తున్న పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించనుంది. ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ ఫీజులు వసూలుచేయనున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. దీనిపై ఈనెల ఆరంభంలోనే పేమెంట్ అగ్రిగేటర్లకు ఐసీఐసీఐ బ్యాంక్ సమాచారమిచ్చినట్లు తెలుస్తోంది. ఐసీఐసీఐలో ఎస్క్రో ఖాతాను నిర్వహించే అగ్రిగేటర్ పై ప్రతి లావాదేవీకి 2 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.6 వరకు ఛార్జీలు విధించనుందట. ఇక, ఎస్క్రో ఖాతా లేనివారైతే.. ఈ ఛార్జీలు రెట్టింపు కానున్నాయి. అంటే ప్రతి లావాదేవీకి 4 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.10 వరకు ఫీజులు వసూలుచే యనున్నట్లు- సమాచారం. ఈ ఛార్జీలతో ఐసీఐసీఐ బ్యాంక్ ఉన్న మర్చెంట్స్‌పై ఎలాంటి అదనపు భారం పడదు. కేవలం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మర్చంట్స్ కోసం డిజిటల్ పేమెంట్లు- నిర్వహించే పేమెంట్ అగ్రిగేటర్లపై మాత్రమే ఛార్జీలు ఉండనున్నట్లు- ఐసీఐసీఐ తమ నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. యూపీఐ లావాదేవీల నిర్వహణకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఇప్పటివరకు ఐసీఐసీఐ బ్యాంకు భరిస్తోంది. ఈ క్రమంలోనే ఖర్చుల భారాన్ని తగ్గించుకునేందుకు బ్యాంకు ఈ ఛార్జీలు విధిస్తోన్నట్లు- సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులను ప్రాసెస్ చేసేందుకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది.

# చైనాలో భారీ వర్షాలకు కొట్టుకుపోయిన బంగారం షాపు

**నగల కోసం ప్రజలు వెతుకులాట**

**నెట్టింట వైరల్‌గా మారిన దృశ్యాలు**

బీజింగ్,జూలై31 చైనాలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో చాలాచోట్ల మెరుపు వరదలు సంభవించాయి. షాంగ్జీ ప్రావిన్స్‌లో వరదల కారణంగా ఓ నగల దుకాణంలో నుంచి బంగారం, వెండి ఆభరణాలు కొట్టుకుపోయాయి. దీంతో వాటిని వెతికేందుకు వీధుల్లో స్థానికులు పోటీపడ్డారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. కొందరు ఈ
పని కోసం వానలో తడుస్తూ వెతకడం మొదలు పెట్టారు. షాపు ముందు నుంచి కాలువలా వెళ్లిన చోటల్లా వెతుకుతూ కనిపించారు. షాంగ్జీ ప్రావిన్స్‌లోని వుచి కౌంటీ-లో జులై 25న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ప్రాంతం సముద్రతీరానికి సమీపంలో ఉంటుంది. ఇక్కడ స్థానికంగా ఉన్న లావోఫెంగ్జియాంగ్ ఆభరణాల దుకాణాన్ని ఎప్పటిలాగే ఉదయం సిబ్బంది తెరిచారు. అప్పటికే భారీ వర్షాలతో ఆ ప్రాంతమంతా జలమయ మైంది. చూస్తుండగానే వరద నీరు దుకాణంలోకి చొచ్చుకొచ్చింది. వరద ఉధృతి పెరగడంతో కళ్లముందే దుకాణంలోని నగలు, సేఫ్ బాక్స్ కొట్టుకుపోయాయి. కొట్టుకుపోయిన వాటిల్లో బంగారు హారాలు, గాజులు,



ఉంగరాలు, చెవి దుద్దులు, వజ్రపు ఉంగరాలు, వెండి ఆభరణాలు ఉన్నట్లు- దుకాణ యజమాని తెలిపారు. సేఫ్ బాక్సులో రీసైకిల్ చేసిన బంగారంతో పాటు భారీగా నగదు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. దాదాపు 20 కిలోల బంగారం, నగదు గల్లంతైనట్లు- తెలిపారు. వీటి విలువ 10 మిలియన్ యువాన్లు అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.12కోట్ల పైనే ఉంటుందని వెల్లడించారు. బంగారం కొట్టుకుపోయిన విషయం తెలియగానే స్థానికులు పెద్దఎత్తున వీధుల్లోకి చేరి బంగారం కోసం వెతకడం ప్రారంభించారు. కొందరు స్వచ్ఛందంగా తమకు దొరికిన ఆభరణాలను వెనక్కి ఇచ్చేశారని దుకాణ యజమాని తెలిపారు. ఇప్పటి వరకు కేజీ బంగారం తమ వద్దకు చేరిందన్నారు. రోజులు గడుస్తున్నా మిగతా బంగారం కోసం స్థానికులు వెతుకుతూనే ఉన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఇలా వెతుకుతున్న వారిని చూసి మరికొందరుకూడా రంగంలోకి దిగడం విశేషం.




# మళ్లీ భారీ నష్టాల్లో మార్కెట్లు..

## 15 నిమిషాల్లో రూ. 5 లక్షల కోట్లు లాస్




దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ రోజు కూడా భారీ క్షీణతను చవిచూస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై 25% సుంకం విధించారనే వార్త మార్కెట్‌లో ఆందోళనను రేకెత్తించింది. దీంతో సూచీలు మొత్తం దిగువకు పయనిస్తున్నాయి.
నెగటివ్ మూడ్‌నిఫ్టీ నెలవారీ ఎక్స్‌పైరీ రోజు కావడంతో మార్కెట్‌లో ఒత్తిడి ఉన్నప్పటికీ, ట్రంప్ నిర్ణయం నెగటివ్ మూడ్‌ను మరింత పెంచేశాయి. ఈ క్రమంలో బీఎస్ఈ సెన్సెక్స్ ఈ రోజు ట్రేడింగ్‌ను 786 పాయింట్ల నష్టంతో 80,695 వద్ద ప్రారంభించగా, నిఫ్టీ 235 పాయింట్లు కోల్పోయి 25,241 వద్ద ఓపెన్ అయింది. బ్యాంక్ నిఫ్టీ కూడా భారీ నష్టాల్లో 422 పాయింట్లు పడిపోయి 55,728 వద్ద ప్రారంభమైంది. దీంతో ఇన్వెస్టర్లు మొదటి 15 నిమిషాల్లోనే రూ. 5 లక్షల కోట్లు నష్టపోయారు.

### రంగాల వారీగా క్షీణత

ఆటో, రియాల్టీ రంగాల సూచీలు అత్యంత దారుణంగా క్షీణించాయి. మీడియా, %ఖూాఖ% బ్యాంక్, కన్స్యూమర్ డ్యూరబుల్స్ రంగాలు కూడా భారీ నష్టాలను చవిచూశాయి. అన్ని రంగాల సూచీలు రెడ్ మార్క్‌లో ట్రేడవుతున్నాయి. ఇది మార్కెట్‌లో ఒత్తిడిని సూచిస్తుంది. సెన్సెక్స్ 30 స్టాక్‌లలో కేవలం ఐదు మాత్రమే గ్రీన్ మార్క్‌లో ఉన్నాయి. ఎటర్నల్, పవర్ గ్రిడ్, టాటా స్టీల్, స్టాక్‌లు అప్‌ట్రెండ్‌లో ఉండగా, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్, టైటాన్, స్టాక్‌లు భారీ నష్టాలను ఎదుర్కొన్నాయి.

### కరెన్సీ మార్కెట్లో కూడా ఒత్తిడి


ఈ ప్రభావంతో రూపాయి మారకం విలువ కూడా డాలరుతో పోల్చితే 27 పైసలు క్షీణించి 87.69 వద్ద ట్రేడవుతోంది. ఇది గత ఐదు నెలల్లో అతి తక్కువ స్థాయి కావడం విశేషం. దిగుమతుల ఖర్చు పెరగడం, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ వంటి అంశాలు రూపాయిపై ఒత్తిడిని మరింత పెంచుతున్నాయి.
మార్కెట్‌లో ఆందోళన
ఈ భారీ క్షీణతకు ప్రధాన కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై 25% సుంకం విధించారనే వార్త. ఈ వార్త మార్కెట్‌లో ఆందోళనను రేకెత్తించింది, దీని ప్రభావం %+×ఖీ% నిఫ్టీలో 200 పాయింట్ల క్షీణతగా కనిపించింది. ఈ సుంకం విధానం భారత ఎగుమతులపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది,
ముఖ్యంగా ఆటో, టెక్స్‌టైల్స్, ఫార్మా రంగాలపై. ఈ పరిణా మాలు పెట్టుబడిదారులలో అనిశ్చితిని పెంచా యి, దీని ఫలితంగా మార్కెట్‌లో అమ్మకాల ఒత్తిడి పెరిగింది. మిడ్‌క్యాప్,
స్మాల్ క్యాప్ సూచీలు కూడా ఒక్కొక్కటి 1.5% కంటే ఎక్కువ పడిపోయాయి. దీంతో ఇండియా %ు× శ% మార్కెట్‌లో భయాన్ని సూచించే ఇండెక్స్ ఏకంగా 7 శాతానికి పెరిగింది. ఇది ట్రేడర్లలో అనిశ్చితి పెరుగుతోందనే సంకేతాన్ని సూచిస్తుంది.

## అమెరికా పన్నుల ఎఫెక్ట్..



ఆగస్ట్ ఒకటో తేదీ నుంచి భారత దిగుమతులపై 25 శాతం పన్నులతో పాటు జరిమానా కూడా విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో దేశీయ సూచీలు నష్టాలను చవిచూశాయి. ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లు కూడా నష్టాల బాట పట్టాయి. ఆగస్ట్ ఒకటో తేదీ నుంచి భారత దిగుమతులపై 25 శాతం పన్నులతో పాటు జరిమానా కూడా విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో దేశీయ సూచీలు నష్టాలను చవిచూశాయి. ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లు కూడా నష్టాల బాట పట్టాయి. మధ్యాహ్నం తర్వాత కాస్త కోలుకుని లాభాల్లోకి వచ్చినప్పటికీ తిరిగి నష్టాల్లోకి జారిపోయింది. చివరకు సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప లాభాలతో రోజును ముగించాయి బుధవారం ముగింపు (81, 481)తో పోల్చుకుంటే గురువారం ఉదయం 700 పాయింట్లకు పైగా నష్టంతో మొదలైన సెన్సెక్స్ మధ్యాహ్నం వరకు లాభనష్టాలతో దోబూచులాడింది. మధ్యాహ్నం తర్వాత లాభాల్లోకి ప్రవేశించింది. ఇంట్రాడే కనిష్టం అయిన 80, 695 నుంచి ఒక దశలో ఏకంగా 1100 పాయింట్లకు పైగా లాభపడి 81, 803 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది.

## వానాకాలం ఆ సమస్యలు వేధిస్తున్నాయా.. వేపతో చక్కటి పరిష్కారం..!



: మన దేశంలోని సాంప్రదాయక వైద్య విధానాల్లో వేపకు చాలా ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా వానాకాలంలో సంక్రమించే చర్మ సంబంధితమైన సమస్యల కు వేపకు మించిన పరిష్కారం లేదని నిపుణులు చెబుతున్నారు. వేప నూనె వేప పసరు ఇలా ఎన్నో రకాలుగా వేపను సమస్యల పరిష్కారానికి వినియోగించవచ్చు. వేపలో నింబిడిన్, అజాడిరెక్టిన్, ఫ్లేవనాయిడ్స్ లాంటి బయోయాక్టివ్ రసాయనాలు ఉన్నాయి. వీటి కారణంగా ఫంగల్, బ్యాక్టీరియల్ వ్యాధులతోపాటు ఇన్‌ఫ్లమేషన్ నుంచి కూడా రక్షణ లభిస్తుంది. వానాకాలంలో గాల్లో తేమ ఎక్కువగా ఉంటుంది. ఫలితంగా చర్మ సంబంధిత సమస్యలు మొదలవుతాయి. వీటికి వేప చక్కని పరిష్కారం చూపుతుంది.
వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు చెమట ఎక్కువగా ఉత్పత్తి అయ్యి చర్మ రంధ్రాలు మలినాలతో పూడుకుపోతాయి. అది చివరకు బ్లాక్ హెడ్స్, పింపుల్స్ వంటి సమస్యలకు దారి తీస్తుంది. వేపలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాల కారణంగా బ్యాక్టీరియా ఇబ్బంది తొలగి చర్మానికి స్వాంతన దొరుకుతుందని నిపుణులు చెబుతున్నారు.

చర్మంపై తెల్లని పొట్టు రేగడాన్ని ఎగ్జిమా అంటారు. ఈ సమస్య ఉన్న వారిని దురద కూడా వేధిస్తుంది. వానా కాలంలో ఈ సమస్య మరింత తీవ్రమవుతుంది. వేపలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎగ్జిమా నుంచి ఉపశమనం కలిగిస్తాయని హెల్త్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. ఫైటో కాంపౌండ్స్, ఫ్లేవనాయిడ్స్, అజాడిరాడియోన్ కాంపౌండ్స్ ఎగ్జిమా తీవ్రం కాకుండా నిరోధిస్తాయని అంటున్నారు.
సోరియాసిస్ ఉన్న వారిలో చర్మంపై పొలుసులతో కూడిన ఎర్రటి ప్యాచెస్ ఏర్పడతాయి. దురద కూడా పెరుగుతుంది. వానాకాలంలో గాల్లోని తేమ కారణంగా సమస్య మరింత తీవ్రమవుతుంది. అయితే వేప పసరు చర్మానికి రాసుకుంటే సోరియాసిస్ నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వేప నూనెలో గాయాలను త్వరగా మానేలా చేసే గుణం కూడా ఉందని తెలుపుతున్నారు.


అదేవిధంగా వానాకాలంలో అథ్లెట్స్ ఫూట్, రింగ్ వార్మ్, కాండిడియాసిస్ వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్లు కూడా ఎక్కువవుతాయి. అయితే వేపలోని యాంటీఫంగల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఈ సమస్యలకు సులువుగా చెక్ పెడతాయి. ఫంగస్ పెరుగుదలను అడ్డుకుని వ్యాధులను నిరోధిస్తాయి. కాబట్టి ఈ కాలంలో వచ్చే అనేక సమస్యలకు వేప మంచి పరిష్కారమని నిపుణులు సూచిస్తున్నారు.

# గుండెపోటు అకస్మాత్తుగా రాదు..

## ఈ ముందస్తు హెచ్చరికలను మాత్రం విస్మరించొద్దు




మరణాలు అందరినీ కలచివేస్తున్నాయి. పసిప్రాయం మొదలు నడివయస్సు వరకు పలువురు గుండెపోటుతో ప్రాణాలు కోల్పోతున్నారు. మరీముఖ్యంగా యువతే ఎక్కువగా గుండెపోటు బారిన పడి ప్రాణాలు వదులుతున్నారు. ఈ మధ్య నిత్యం ఇలాంటి ఘటనలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కరోనా తర్వాత యువగుండెకు ముప్పు వాటిల్లుతోంది. అప్పటివరకూ బాగానే ఉన్నవారు అంతలోనే ఉన్నచోటే కుప్పకూలి గుండెపోటుతో ప్రాణాలు వదులుతున్నారు. 2024లో భారత్‌లో హృదయ సంబంధిత మరణాలు ప్రధాన ఆరోగ్య సమస్యగా ఉన్నాయి. దేశంలో ప్రతి నలుగురిలో ఒకరు గుండెపోటుతో మరణిస్తున్నారు. అయితే, గుండెపోటు ఆకస్మాత్తుగా సంభవించదని . కొన్ని గంటలు, రోజులు, నెలలు, ఒక్కోసారి ఏడాది ముందే మన శరీరానికి హెచ్చరిక సంకేతాలు అందుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



ఛాతీలో అసౌకర్యం, అలసట, అజీర్ణం వంటి తేలికపాటి లక్షణాలు గుండెపోటుకు హెచ్చరిక సంకేతాలుగా పేర్కొంటున్నారు. వాటిని ప్రజలు విస్మరించడం వల్లే చివరికి ప్రాణాలు వదులుతున్నారన్నారు. ఇలాంటి లక్షణాలు అనిపించినప్పుడే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇక ఆకస్మిక గుండెపోటు సంభవించినప్పుడు ఛాతీలో తీవ్రమైన నొప్పి, అసౌకర్యం, ఊపిరి ఆడకపోవడం, తల తిరగడం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కలినిపిస్తాయని నిపుణులు పేర్కొన్నారు.

కొంతమందికి గుండెపోటుకు గురవడానికి కొన్ని రోజులు లేదా వారాల్లో అసాధారణ అలసట, ఛాతీలో అసౌకర్యం, ఊపిరి ఆడకపోవడం వంటి లక్షణాలు కనిపించొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిని ప్రోడ్రోమల్ లక్షణాలు అంటారు. ఈ లక్షణాలను ప్రారంభ దశలో గుర్తించడం చాలా కష్టమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. లక్షణాలను గుర్తించి సకాలంలో సరైన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాద తీవ్రతను తగ్గించొచ్చని పేర్కొంటున్నారు. ఛాతీలో నొప్పి లేదా అసౌకర్యం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చేతులు, వీపు, మెడ, దవడ, కడుపులో నొప్పి లేదా అసౌకర్యం, తలనొప్పి లేదా తలతిరగడం, కోల్డ్ స్వెట్స్, వికారం లేదా వాంతులు వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## వార్-2 నుంచి ఊపిరి ఊయలగా సాంగ్ విడుదల






బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, అలాగే మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ల కలయికలో.. దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన, భారీ పాన్ ఇండియా యాక్షన్ చిత్రమే 'వార్ 2'. ఒక క్రేజీ మల్టీస్టారర్‌గా వస్తున్న ఈ మూవి కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి ఫైనల్ గా మ్యూజికల్ ట్రీ-ట్ వచ్చేసింది. వార్ 2 నుంచి 'ఊపిరి ఊయలగా' అనే లవ్ సాంగ్ విడుదలైంది. ప్రస్తుతం ఈ సాంగ్ అభిమానుల్లో, యూత్‌లో మంచి క్రేజ్ సంపాదిస్తోంది. హృతిక్ రోషన్ - కియారా అద్వానీ కెమిస్ట్రీక్రి ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాఫ్ట్‌గా, ఎమోషన్‌తో నిండిన ఈ ప్రేమ గీతం ఓ ఊహించని టోన్‌ని పరిచయం చేస్తోంది. ఈ పాటకు తెలుగు లిరిక్స్‌ని రాసిన చంద్రబోస్ భావోద్వేగాన్ని అద్భుతంగా పలికించారు. శశ్వత్ సింగ్, నిఖితా గాంధీ వినిపించిన గాత్రం పాటకు మరింత ప్లస్ అయ్యింది. ఇక హృతిక్ ÷-టసైలిష్ లుక్, కియారా స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ వీడియో సాంగ్ విజువల్స్, ముఖ్యంగా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ కూడా అదిరిపోయింది. ఈ పాట విడుదలతో ÷ఔఆ 2 మూవీపై ఉన్న బజ్ మళ్లీ పీక్స్‌కి చేరింది.

## ప్రేక్షకులను ఆకట్టుకునేలా కింగ్డమ్ మూవీ





విజయ్ అభిమానులకు పండగలాంటి సినిమా

విజయ్ దేవరకొండ సినిమా వస్తుందంటే యువతలో అమితాసక్తి నెలకొంటుంది. వరుస సినిమాలు చేస్తున్నా, బాక్సాఫీస్ వద్ద మేజిక్ క్రియేట్ చేయడంలో తడబడుతున్నారు. ఈ నేపథ్యంలో గౌతమ్ తిన్ననూరితో కలిసి ఆయన చేసిన తాజా చిత్రం 'కింగ్డమ్' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక కథలోకి వెళితే...సూరి (విజయ్ దేవరకొండ) ఓ కానిస్టేబుల్. చిన్న వయసులోనే కుటుంబానికి దూరమైన తన అన్న శివ (సత్యదేవ్) జాడ కోసం వెతుకుతుంటాడు. ఆ ప్రయత్నంలో ఉండగానే పోలీస్ అధికారులకీ సూరికి మధ్య గొడవ జరుగుతుంది. అది తన పై అధికారుల వరకూ వెళ్తుంది. అందుకు సంబంధించి విచారణ జరుగుతున్నప్పుడు ఊహించని రీతిలో సూరికి ఓ మిషన్ బాధ్యతల్ని అప్పజెబుతారు. సూరి వెతుకుతున్న తన అన్న శివ ఆచూకీ శ్రీలంక సమీపంలోని దివి అనే ఓ ద్వీపంలో ఉందని, గూఢచారిగా అక్కడ పనిచేయాలని చెబుతారు. తన అన్న కోసం ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్ధమైన సూరి... పై అధికారి చెప్పినట్టే శ్రీలంకలో అడుగు పెడతాడు. అత్యంత ప్రమాదకరమైన స్మగ్లింగ్ కార్టెల్ అదుపాజ్ఞల్లో ఉన్న దివిలోకి సూరి ఎలా అడుగు పెట్టాడు?ఇంతకీ శివ ఆ దివికి ఎందుకు వెళ్లాడు? ఆ ద్వీపంలో ఉన్న తెగకీ, శివకీ సంబంధం ఏమిటి? అక్కడి తెగ 70ఏళ్లుగా ఎవరి రాకకోసం ఎదురు చూస్తూ ఉంటుంది? తన అన్నతో కలిసి సూరి తిరిగొచ్చాడా?అన్నది చిత్ర కథ. అన్నదమ్ముల చుట్టూ తిరిగే గ్యాంగ్‌స్టర్ డ్రామా ఇది. తెలుగులో ఇలాంటి కథలు కొత్తేమీ కాదు కానీ, మిగతావాటితో పోలిస్తే దీనిలో అన్నదమ్ముల బంధం, ద్వీపంలో చిక్కుకుపోయిన ఓ తెగ నేపథ్యమే 'కింగ్డమ్'ను భిన్నంగా నిలుపుతుంది. గ్యాంగ్‌స్టర్ కథలకి డ్రామా కీలకం. ఆ విషయంలో దర్శకుడు గౌతమ్ తిన్ననూరి రచన బలమైన ప్రభావమే చూపిస్తుంది. డ్రామాతోపాటు కథా ప్రపంచంలో లీనం చేసే విజువల్స్, వాటికి మరింత బలాన్నిచ్చే సంగీతం, తెరపైన పాత్రలు తప్ప నటులే కనిపించని అభినయాలు... ఇలా అన్నీ ఉన్నా ఆ స్థాయిలో భావోద్వేగాలు బలంగా పండించలేకపోయారు. 1920ల నాటి నేపథ్యాన్ని తెరపై ఆవిష్కరిస్తూ కథని ఆసక్తికరంగా మొదలు పెట్టాడు దర్శకుడు. తొలి సన్నివేశంతోనే 'కింగ్డమ్' ప్రపంచంలో లీనమయ్యేలా చేశారు. ఆ తర్వాత కానిస్టేబుల్‌గా సూరి జీవితం, అన్న జాడ కోసం అతను చేసే ప్రయత్నాలు, ఆ తర్వాత మిషన్ బాధ్యతల్ని భుజాన వేసుకునే సన్నివేశాలతో సినిమా వేగంగానే పరుగులు పెడుతుంది. కథ శ్రీలంకకి మారాక జాఫ్నా జైలు నేపథ్యంతో పాటు, సూరి, శివ... తాము అన్నదమ్ములమనే విషయం ఇద్దరికీ ఎప్పుడు తెలుస్తుందనే అంశాలు ప్రేక్షకుల్లో ఆత్రుతని, ఆసక్తిని రేకెత్తిస్తాయి. అడుగడుగునా నాటకీయతతో సన్నివేశాల్ని మలిచినా, కథకు ప్రధానంగా అవసరమైన భావోద్వేగాల్ని ఆవిష్కరించలేకపోయారు. కథ నుంచి పక్కకు వెళ్లకుండా సన్నివేశాల్ని తీర్చిదిద్దడం సినిమాకు కలిసొచ్చింది. పతాక సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. 'కింగ్డమ్' ప్రపంచాన్ని ఆవిష్కరించడంలో నటీనటులు, సాంకేతిక బృందం పడిన శ్రమతో తెరపై స్పష్టంగా కనిపిస్తుంది.

## కింగడమ్ మూవీని చూసి మెచ్చుకున్న హిమాన్షు






లవ్ ఎమోజీతో ఐలవ్‌యూ అంటూ విజయ్ రిప్లై స్టార్ కథానాయకుడు విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ చిత్రంను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొడుకు హిమాన్షు రావు వీక్షించాడు. ఈ సినిమాపై ప్రశంసలు కురిపించాడు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో నా స్నేహితులతో కలిసి 'కింగ్‌డమ్' సినిమా చూశాను. ఒక థియేటర్‌లో ఇంత మంచి అనుభూతి పొందడం నాకు ఇదే మొదటిసారి!. స్క్రీన్ కూడా చాలా పెద్దగా ఉండడంతో, ప్రేక్షకులంతా సినిమాను బాగా ఎంజాయ్ చేస్తూ అరుస్తున్నారు. థియేటర్ వాతావరణం మొత్తం గూస్‌బంప్స్ తెప్పించేలా ఉండడమే కాకుండా. చాలా ఎనర్జీ కనిపించింది. అలాగే ఈ సినిమాలో విజయ్ దేవరకొండ నటన అద్భుతంగా ఉంది. సినిమా అయితే నాకు చాలా నచ్చిందంటూ హిమాన్షు రాసుకొచ్చాడు. అయితే ఈ పోస్ట్‌పై విజయ్ స్పందిస్తూ.. హిమాన్షు లవ్ యూ అంటూ లవ్ ఎమోజీలను పెట్టాడు. కాగా ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.




## మనమే కొట్టినాం..రష్మిక ట్వీట్

విజయ్ దేవరకొండ నటించిన తాజా చిత్రం 'కింగ్‌డమ్' విడుదలై, అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. అభిమానులూ, ఇండస్ట్రీ వాళ్లు సోషల్ మీడియాలో హర్షధ్వానాలు చేస్తున్న వేళ, ఓ ఎమోషనల్ ట్వీట్ అందరినీ ఆకట్టుకుంటోంది. తాజాగా నేషనల్ క్రాష్ రష్మిక మందన్న 'నీకూ, నిన్ను ప్రేమించే ప్రతి ఒక్కరికి ఇది ఎంత ముఖ్యమో నాకు తెలుసు విజయ్.. మనమే కొట్టినాం కింగ్‌డమ్. అని ట్వీట్ చేసింది. ఈ మాటల వెనుక ఉన్న భావం సూటిగా హృదయాలను తాకుతుంది. విజయ్ దేవరకొండ ఎంతగా కష్టపడ్డాడో, ఈ సినిమా మీద ఆయనకు ఎంత నమ్మకంతో ఉన్నారో - అన్ని ఈ టీ-÷-వట్ లో స్పష్టంగా కనపడుతున్నాయి. ముఖ్యంగా 'మనమే కొట్టినాం' అన్న మాటలో గర్వం, భావోద్వేగం రెండూ సమపాళ్లలో ఉన్నాయి. తాజాగా ఈ ట్వీట్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతుంది. ఇక కింగ్‌డమ్ చిత్రం ప్రస్తుతానికి పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తోంది. విజయ్ కొత్తగా ఎంచుకున్న కథ, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం, టె-క్నికల్ టీమ్ చూసినవాళ్లంతా సినిమా బ్లాక్ బస్టర్ అని చెబుతున్నారు. ఈ తరహా మద్దతు, ప్రేమ విజయ్ దేవరకొండకు మరో స్థాయిలో నిలిచేలా చేస్తోంది.



## విజయ్ సేతుపతిపై మహిళ ఫిర్యాదు

### నేనేంటో నా కుటుంబానికి తెలుసన్న సేతుపతి

ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చి స్టార్‌గా ఎదిగారు నటుడు విజయ్ సేతుపతి. ఆయనపై ఓ మహిళ ఇటీవల సంచలన ఆరోపణలు చేసింది. కోలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ బాగా ఉందని ఆమె సోషల్‌మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. దీంతో ఈ అంశం తీవ్ర చర్చకు దారితీసింది. తాజాగా తనపై వచ్చిన ఆరోపణలపై విజయ్ సేతుపతి స్పందించారు. తన కుటుంబం ఎంతో బాధ పడిందన్నారు. ఆమెపై తన టీమ్ సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేసిందన్నారు. నన్ను ఎన్నోఏళ్లుగా చూస్తున్నవారంతా ఆమె ఆరోపణలు చూసి నవ్వుకున్నారు. నేనేంటో నాకు తెలుసు. ఈ రకమైన తప్పుడు ఆరోపణలు నన్ను బాధించలేవు. కానీ, నా కుటుంబం, సన్నిహితులు ఎంతో కలత చెందారు. 'వీటిని పట్టించుకోకండి. ఆమె ఫేమస్ కావడం కోసం కావాలని ఇలా చేస్తోంది. కొన్ని నిమిషాలపాటు-హైలైట్ అవుతుంది. పాపం ఎంజాయ్ చేయనీయండి' అని వారితో చెప్పాను. మేము ఆమెపై సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశాం. ఏడు సంవత్సరాలుగా నేను ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. ఇప్పటివరకూ దేనికీ భయపడలేదు. ఇలాంటివి ఎప్పటికీ నన్ను బాధించవు అని విజయ్ సేతుపతి వివరించారు.

## రఘువంశీ స్టోరీ ఆధారంగా...

### హనీమూన్ ఇన్ షిల్లాంగ్ మూవీ



మేఘాలయలో హనీమూన్ హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఉదంతం ఆధారంగా బాలీవుడ్ సినిమా తీయనున్నారు. ఈ కేసులో వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని, అందుకే సినిమా తీసేందుకు తాము ఆమోదం తెలిపామని రాజా రఘువంశీ కుటుంబ సభ్యులు చెప్పారు. బాలీవుడ్ దర్శకుడు ఎస్పీ నింబావత్ డైరెక్షన్‌లో 'హనీమూన్ ఇన్ షిల్లాంగ్' పేరుతో సినిమా తెరకెక్కనుంది. షూటింగ్ కోసం ఇప్పటికే ఏర్పాట్లు- చేస్తున్నట్లు- నింబావత్ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘోరాలు జరగకూడదనే ఉద్దేశంతో ఈ సినిమా తీసేందుకు సిద్ధమయ్యామన్నారు. ఇప్పటికే స్క్రిప్ట్ర పనులు పూర్తయ్యాయని చెప్పారు. 80 శాతం చిత్రాన్ని ఇండోర్‌లో, 20 శాతం సీన్లు మేఘాలయలో తెరకెక్కిస్తామని తెలిపారు. అయితే నటీ-నటు-ల వివరాలను ఆయన ఇంకా వెల్లడించలేదు. ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ ఈ ఏడాది మే 11న సోనమ్ రఘువంశీని వివాహం చేసుకున్నాడు. కొత్త దంపతులు హనీమూన్ కోసం మే 20న మేఘాలయ వెళ్లారు. ఆ తర్వాత ఇద్దరూ కనిపించకుండా పోయారు. పదకొండు రోజుల తర్వాత పోలీసులు రాజా రఘువంశీ మృతదేహాన్ని లోయలో గుర్తించారు. పోలీసులు అనుమానాస్పద మరణంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. జూన్ 7న ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపుర్‌లో రోడ్డు పక్కన డాబా వద్ద సోనమ్ రఘువంశీ ప్రత్యక్షమైంది. గుర్తుతెలియని వ్యక్తులు తనను కిడ్నాప్ చేస్తే తప్పించుకుని వచ్చానని పోలీసులకు తెలిపింది. అయితే విచారణలో సోనమ్ రఘువంశీ తన ప్రియుడితో కలిసి భర్త రాజా రఘువంశీని హత్య చేసిందని తేలింది. ఈ హనీమూన్ మర్డర్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.